
# నేటిధాత్రి

నిఖార్సయిన వార్తల నిజరూపం

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

Monday 1-04-2024 Vol: 20 Issue: 3 Pages : 2 Rs 6.00

## రికాంలేని రిజిస్ట్రార్ల ఆమ్దానీ

బాబు చాలా గొప్పోడు ఆదాయానికి మించిన ఆస్తుల్లో పేరునోడు.!

- మాజీ మంత్రి అండదండలతో ఎదిగాడు.!
- అక్రమ రిజిస్ట్రేషన్ లను సక్రమం చేశాడు దండుకున్నాడు.!
- ప్రస్తుతం ఆ శాఖ మంత్రి ఆ జిల్లా మంత్రి అవ్వడం వల్ల భయపడుతున్నాడు.!
- ప్రభుత్వం మారడంతో "క్యూ" కడుతున్న "బాబు" బాధితులు.!

"కిరణ్" డైరెక్షన్‌లో "బాబు" నడిపిన అవినీతి క్రీడ.!

త్వరలో



# Water Crisis Started in Villages



Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

- Rural areas again fell in water crisis
- Crops are drying up with lack of water
- Crops are in the way of collapse with lack of water
- Defunct bore wells causing agony in farmers
- Wells came to pre TRS position
- No guarantee return on investiments
- Farmers life again fell in measurable condition
- Debt trap again hide behind the farmers
- If this situation continues...migrations may start from villages

HYDERABAD, NETIDHATHRI:

The felling of tear drops from villages began to start. Again rural areas again reaching back to dry conditions faced prevailed ten years back. Till yesterday Telangana farmer used to sit in pride looking at his fertile land

## Telangana is Looking For KCR

2






# Water Crisis Started in Villages




HYDERABAD,

NETIDHATHRI:

The felling of tear drops from villages began to start. Again rural areas again reaching back to dry conditions faced prevailed ten years back. Till yester day Telangana farmer used to sit in pride looking at his fertile land with surplus production. Now again the days of draught make them to fear about their future. Till three months back, entire Telagana remain like green carpet now gradually transforming into dry again. From Adilabad to Khammam there were no complaints on water for farming in the state. Within three months of period why the entire situation turned into topsy-turvy is the bigge st question remain carving the minds of average Telan gana person. Why the water flown without interruption now began to stop? How all the bore wells and wells facing defunct problem? For what purpose fourteen years relentless fight continued for separate state? Only for water! Unfortunately the state is now again falling in water crisis. Looking at this situation, farmers hearts are began to burn. Is Kaleswaram damaged beyond repairs? Is it the mistake of previous rulers? Inquiry is the best answer for these questions. Not only BRS party but also every person in Telangana asking to make repairs to Kaleswaram project which urgently needed. KCR is also stressing the same thing. 'If you have enmity on us, we both look at it but it is not good to take revenge on farmers by neglecting Kaleswaram repairs', this is the opinion expressing by every Telangana person. Why this present Government has been indifferent towards Kalesaram remain a great puzzle. The negligence of this government transforms Telangana into previous form. Separate Telangana is formed only for water, employment and funds. Just computers won't provide food. Only farmers can give you food with cultivation. Without sufficient water they also can't do anything. In previous tens of farmers fell in debt trap because of failure of bores. Since ten years such farmers felt like festival and remain happy with surplus yields. KCR transformed farming like festival, in front of those Chandrababu like leaders who ridiculed farming is nothing but loss. Only computer will cause for development. Now they also agreed the fact that farming only the source to provide food for everybody. How much the country is large it shall depend on agriculture. Without agriculture no country can be able to provide food to its people. Governments shall take care on food security. Unfortunate thing is that the present Telangana Government is unable to assess the situation and plight of the farmers.

Those who are playing politics are not bothering about this situation. Water problem already started in Telangana. All the crops are at the edge of dry up. During united state rule, Telanangana farmers never led happy life. Chendrababu himself said one time that, when Telangana people don't know about rice, Telugudesam party launched Rs.2kg rice scheme. Telangana people never forget those words. But leaders have forgotten what they said. Those lands which were ridiculed by then leaders as unfit for cultivation, now transformed into green carpet with highest yields. Godaviari River water irrigated large folk of lands and transformed them in to wet lands. Unfortunately since there months entire history of fertile Telangana got reversed and lack of water those wet lands are gradually transformed into dry lands. If three years back Kaleswaram project got problem, how KCR gave water to Telangana lands? How KCR was able to fill all the tanks in the state in the process of chain system before the construction of Kaleswaram. As per their saying if Kaleswaram not provided water for single acre of land, now why all the crops gradually drying up? Why farmers eyes are filling with full of tears and the why the dried crops has been utilising as fodder for cattle? How can you imagine that a famer intentionally destroy his crop?

Since came to power KCR highly concentrated on how to give water to farmers without any interruption. If he didn't think like that how can it possible to supply irrigation water all such lands? When KCR came to power tanks in Telangana were not in good condition. Now these tanks have some moisture. At that time they totally remain in dry condition and all of them filled with plats. It is not such easy to transform such defunct tanks to bring to normal condition. With the help of Mission Bhagiratha KCR successfully filled all the tanks with water. On the bunds of such tanks TRS government had grown tady plants. With his relentless efforts within three years of period KCR successfully filled 46000 tanks with full of water. The silt in the tanks was shifted by farmers to their lands to protect their fertility. Even in night time looking at water that flowing in fields, farmers felt very happy. During ten years period tears never fall from the eyes of farmers. All the farmers enjoyed and felt happy looking at the surplus production of crops in their fields. Once there was one tractor for one village. Now every house hold has one tractor. Paddy harvesting machines were less in number one time. But now they are present in every village. Now those harvesting machines remain silent without work. Why now Telangana has feared of facing draught condition.

Still summer season not yet started. No water for crops and no water for drinking. Already the water problem started in Telangana villages. It is not good for any government remain indifferent towards farmers. Those who questioned about fertilizer supply to farmers, now not asking about water. When Kaleswaram is not working, the method of filling the tanks in the state already prevailed. Why the present Government not doing this work? Why it is not willing to eradicate the problems faced by farmers? Once, Revanth Reddy had been demanded for paying Raitu Bandhu instalments for three crops. Now he became the Chief Minister of the state. Now crops are drying up. If we observe the present situation, farmers have to wait till the advent of monsoon rains in the month of June. If the Government able to maintain full water in all tanks, this situation might not occurred. In these circumstances farmers are eagerly looking for the re-entry of KCR. Farmer has affection against KCR and KCR has affection towards farmers. But these two are in distance away from each other. This is the effect of time!

Scan QR to hear and read this news in our Natidhatri


# నేటిధాత్రి ®

నిష్పక్షపాత వార్తకు నిజరూపం

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

సోమవారం | 1-04-2024 | సంపుటి : 20 | సంచిక : 3 | పేజీలు : 10 | రూ॥ 6.00





## రికాంలేని రిజిస్ట్రార్ల ఆమ్దానీ

**బాబు చాలా గొప్పోడు ఆదాయానికి మించిన ఆస్తుల్లో పేరున్నోడు.!**

- ➤మాజీ మంత్రి అండదండలతో ఎదిగాడు.!
- ➤అక్రమ రిజిస్ట్రేషన్ లను సక్రమం చేశాడు దండుకున్నాడు.!
- ➤ప్రస్తుతం ఆ శాఖ మంత్రి ఆ జిల్లా మంత్రి అవ్వడం వల్ల భయపడుతున్నాడు.!
- ➤ప్రభుత్వం మారడంతో "క్యూ" కడుతున్న "బాబు" బాధితులు.!

**"కిరణ్" డైరెక్షన్‌లో "బాబు" నడిపిన అవినీతి క్రీడ.!**

త్వరలో





## మహిళా పోలీసుల కష్టాలు

# పాలకులకు పట్టవా?

### సమాజంలో మహిళకు న్యాయం మేడిపండేనా?

**▸▸ఎండలో మగ పోలీసులతో సమాన విధులు! ▸▸డిపార్ట్మెంట్ లో గౌరవం లేని జీవితాలు!**

- ▸▸మహిళా పోలీసుల సమస్యలు పాలకులకు తెలియవా?
- ▸▸వృత్తి పరమైన వ్యధలు తీర్చరా?
- ▸▸వాళ్లు పడే కష్టాలు కనపడవా?
- ▸▸మహిళా స్టేషన్ విధులు వారికి వద్దా?
- ▸▸అక్కడ కూడా పురుషాధిక్యతేనా!
- ▸▸సమాజంలో మహిళకు న్యాయం మేడిపండేనా?
- ▸▸వివక్ష ఇక్కడ ఇంకా కొంత ఎక్కువ పాలు?




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888




**హైదరాబాద్,నేటిధాత్రి:**
పోలీసులు అనగానే కర్కషం..కాఠిణ్యం, లాఠిణ్యమే అభిప్రాయంతో వుంటాం...కానీ ఆ అభిప్రాయం తప్పు. పోలీసు అంటే ఒక ధైర్యం.. ఒక బలం.. ఒక నమ్మకం కూడా వుంటాయి. మనిషి ముందడుగు వేయాలనుకున్నా పోలీసు సమాజం వెనుకుందనే ధైర్యమే మనకు ఎక్కువ. తనకు అన్యాయం జరిగిందని మొదటి పిర్యాదు ఇచ్చేది పోలీసుకే. అర్ధరాత్రైనా, అప రాత్రైనా ధైర్యంగా మనకు అండగా నిలిచేది పోలీసే. ఆ డ్రెస్సు వేసుకోవడం కలగా తపించే వారు, జీవించే వారు చాలా మంది వుంటారు. సహజంగా అందరూ పోలీసు కావాలని అనుకోరు. సమాజం కోసం పని చేయాలి. ప్రజల కోసం పని చేయాలి. దేశం కోసం పని చేయాలన్న ఆశయం వున్న వారే పోలీసు ఉద్యోగం వైపు చూస్తారు. ఇక్కడ ఆయాచితంగా పోలీసు అయ్యాను అని చెప్పుకునే వారు ఒక్కరు కూడా వుండరు. తప్పని పరిస్థితులలో పోలీసు అయ్యాను అని చెప్పే వారు కూడా వుండరు. పోలీసు కావాలన్న లక్ష్యంతో వచ్చిన వారే నూటికి తొంభై తొమ్మిది శాతం వుంటారు. అలాంటి గొప్ప వ్యవస్థ పోలీసుది. ఆ పోలీసు సమాజంలో కూడా వివక్ష అనేది తెల్లని కాగితం మీద నల్లని మచ్చ లాంటిది. కనిపించడం మంచిది కాదు. ఆ పోలీసు ఉద్యోగంలో చిన్న చూపు అసలే పనికి రాదు. ఇదిలా వుంటే పోలీసు వ్యవస్థలో మహిళా పోలీసులు అనుభవించే కష్టాలు అన్నీ ఇన్ని కావు. మహిళలైనా, పురుషులైనా పోలీసు కావాలనే లక్ష్యంతో వచ్చిన వారే అన్నది మర్చిపోవద్దు.



### పోలీసులలో వివక్ష అన్నది పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు ఎంతో వుందన్నది నిర్వివాదాంశం.

ఎస్పీ స్థాయిలో వున్నా, ఆపై స్థాయి అయినా సరే మహిళలు వివక్షకు గురౌతున్నారు. ప్రతి మహిళా పోలీసు ఏ ఒక్క పురుష పోలీసుకు తక్కువ కాకుండా విధులు నిర్వర్తిస్తున్నారు. ఎన్నో త్యాగాలు చేస్తున్నారు. ఒక దశ దాటిన తర్వాత కూడా పోస్టింగ్‌లలో కూడా వెనకకు నెట్టివేస్తున్నారు. డిజిపి స్థాయికి వచ్చిన ఒక్క మహిళా పోలీసు అధికారినైనా చూపించగలరా? ప్రభుత్వాలలో చీఫ్ సెక్రెటరీలుగా మహిళా ఐఏఎస్‌లు పదోన్నతులు పొందుతున్నారు. రిటైర్ అవుతున్నారు. కానీ డిజిపిలుగా మాత్రం వారికి ఎప్పుడూ అవకాశం ఇవ్వరు. గతంలో దేశంలో మహిళా హోం మంత్రులుగా కూడా పాలకులు అవకాశం ఇచ్చే వారు కాదు. మొదటి సారి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సబితా ఇంద్రారెడ్డి కి ఆ పదవిని ఇచ్చారు. ఆ సమయంలో కొంతమంది మహిళా పోలీసులకు ఒక దశ వరకు అవకాశాలు అందాయి. కానీ ఏ మహిళా అధికారి డిజిపి కాలేదు. ఆ తర్వాత కనీసం ఆ అవకాశం కూడా ఎవరికీ రాలేదు. ఎంత పెద్ద స్థాయి పురుష అధికారితో సమానంగా రాత్రనక, పగలనక, ఎండనక, వాననక మహిళా పోలీసు అధికారులు పని చేస్తున్నారు. మరి ఈ విషయాలు ఏ పాలకులకు పట్టవా? మహిళలు ముఖ్యమంత్రులుగా వున్న రాష్ట్రాలలో కూడా ఇవే పరిస్థితులు వున్నాయి. పైగా ఎంత పెద్ద స్థాయిలో వున్నా మహిళా పోలీసు అధికారులకు వేధింపులు వుంటాయంటే ఇంకా మనం ఎలాంటి సమాజంలో వున్నామో! అర్థం చేసుకోవచ్చు. ఇక్కడ ఒక విషయం చాలా మందికి తెలియదు. ప్రభుత్వం లో వుండే ఏ శాఖలోనైనా మహిళా అధికారులు, ఉద్యోగులు తమకు జరిగే అన్యాయాలను ప్రశ్నిస్తారు. వేధింపులపై స్పందిస్తారు. మీడియాకు వివరిస్తారు. ఆఖరుకు పోలీసులకు పిర్యాదు చేస్తారు. కానీ ఏ ఒక్కసారైనా మహిళా పోలీసు అధికారులు తమకు అన్యాయం జరుగుతోందని చెప్పిన సందర్భాలు వున్నాయా? వారు ఎదుర్కొంటున్న వేధింపుల గురించి చెప్పుకునే అవకాశం వుందా?



పై అధికారులకు చెబితే వింటారా? డిపార్ట్మెంట్ పరువు పోతుందని వారి నోరు నొక్కేస్తారు. పరువు అనేది ఒక్క పోలీసు శాఖకేనా? మహిళా పోలీసులకేనా? ఇది వివక్ష కాదా? వారి హక్కులు హరించడం కాదా? ఇంకా ఈ వివక్ష ఎంత కాలం? మహిళా పోలీసులు ప్రశ్నించొద్దు. మరి వారికి ఎవరు అండగా నిలవాలి. వారి హక్కులను ఎవరు కాపాడాలి.

### మహిళా పోలీసుల సమస్యలు ఏమిటి? అనే చర్చ ఎప్పుడైనా సమాజంలో జరిగిందా?

కనీసం డిపార్ట్మెంట్‌లో నైనా జరుగుతుందా? ప్రకృతిలో ఏ జీవిలోనైనా రెండు వర్గాలుంటాయి. వాటిలో కూడా ఆడ జీవులకు ప్రత్యేక గుణాలు ఆపాదించబడతాయి. చీమలలో కూడా ఆడ చీమనే రాజు అంటారు. పులలో ఆడ పులి మాత్రమే వేటాడుంది. ఇది ఎంతమందికి తెలుసు. మరి మనుషులలో పురుష జాతి అహంకారమెందుకు? ఆధిపత్యమెందు? ఆకాశంలో సగమని గొప్పలు చెప్పుకుంటాం. ఎంత వరకు అనుసరిస్తున్నాం. ఆచరిస్తున్నాం. పోలీసు వ్యవస్థ కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు చిన్న చూపే...పోలీసు స్టేషన్లలో మహిళా కానిస్టేబుళ్లను మగ పోలీసు అధికారులు ఎలా సంభోదిస్తారో...బయటి ప్రపంచానికి తెలుసా? చెప్పుకుంటే పరువు పోతుందని, పలుచనౌతామని దిగమింగుకుంటారు? ఎంత మంది మహిళా పోలీసులు వేధింపులకు గురౌతున్నారో పోలీసు పెద్దలకు తెలియదా? అందరూ ఒకే చదువు చదువుకున్నారు? ఒకే విధులు నిర్వర్తిస్తున్నారు. పురుష కానిస్టేబుళ్లకు వుండే విలువ మహిళా కానిస్టేబుళ్లకు వుందని ప్రకటించగలరా? ఎక్కడా చిన్న చూపు లేదని చెప్పగలరా? వ్యవస్థ అన్న తర్వాత అంతటా? వేధింపులుంటాయని సమర్థిస్తారా? వ్యవస్థలో జరిగే వేధింపులు ఆపాల్సిన పోలీసు సమాజంలోనే మంచికి దిక్కులేకపోతే ఎలా? ప్రపంచం మారుతోంది. విలువలు పెరగాల్సిన కాలంలో వున్నాం. ఆడ మగ అనే తేడా లేని సమాజంలో జీవిస్తున్నామని



చెప్పుకుంటున్నాం..మనల్ని మనమో మోసం చేసుకుంటున్నాం.

### మహిళా స్టేషన్ విధులు వారికి వద్దా?

మహిళా పోలీసు స్టేషన్లలో పురుషులకు పోస్టింగ్ లెందుకు? మహిళా సిఐలు, ఎస్సైలు లేరా? వాళ్లకు పోస్టింగ్‌లు ఇవ్వరా? ఇదిలా వుంటే మహిళా పోలీసులను ట్రాఫిక్ విభాగంలో విధులు అప్పగించడం వివక్ష కాదా? మహిళా పోలీసులకు శిక్ష వేయడం కాదా? వారిని శారీరకంగా హింసించడం కాదా? ట్రాఫిక్ కంట్రోల్ చేసే సమయంలో మగ పోలీసు డ్యూటీ టైం లో ఎదురయ్యే కొన్ని సమస్యలు తీర్చుకునేందుకు అనేక అవకాశాలున్నాయి. కానీ మహిళా పోలీసులకు ఆ అవకాశం వుందా? ఇంటి నుంచి బయలుదేరితే డ్యూటీ ముగించుకొని ఇంటికి వచ్చే వరకు ఆగాల్సిందే! నిజంగా ఆడవారికి అది దేవుడిచ్చిన వరమే కావొచ్చు. నిత్యం మనం మంతెన సత్యనారాయణ వంటి వారి ఆరోగ్య సూత్రాలు వింటుంటాం. వాటిని ఆచరిస్తుంటాం. మనం నిత్యం కనీసం రెండు లీటర్ల మంచినీళ్లు తీసుకుంటేనే ఆరోగ్యంగా వుంటామని చెప్పగా వింటుంటాం. డాక్టర్లు కూడా మంచి నీళ్లు బాగా తాగండి అని చెబుతుంటారు. మరి ట్రాఫిక్ విభాగంలో పని చేసే మహిళా పోలీసులు నీళ్లు ఎక్కువగా తాగలేరు. దాంతో శరీరంలో ఉష్ణం పెరుగుతుంది. రక్తం చిక్కబడుతుంది. చిన్న వయసులోనే బిపిలు, షుగర్లు వస్తాయి. ఉబ్బసం లాంటి వ్యాధులు ఎక్కువగా మహిళలనే వేధిస్తుంటాయి. ఇన్ని కష్టాలు, నష్టాలు ఎదుర్కొంటూ విధులు నిర్వహిస్తే వారికి దక్కే గౌరవం ఏమిటి? ఇక మహిళా పోలీసు స్టేషన్లలో మహిళా సిఐలు, ఎస్సైలు వుంటే మహిళల సమస్యలు త్వరగా పరిష్కారమౌతాయి. బాధిత మహిళలకు న్యాయం జరుగుతుంది.



ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం వుంది. పోలీసు వ్యవస్థలో చైతన్యం నిండాల్సిన అవసరం వుంది. సమాజంలో చర్చ జరిగితే తప్ప పాలకులు కదలలేరు. అందువల్ల మహిళా దినోత్సవాలు జరుపుకునే పెద్ద పెద్ద సభలకు కూడా మహిళా పోలీసుల బందోబస్తు నిర్వహించే పరిస్థితి వుండడం మన వ్యవస్థ దురవస్థ..!! అంతే!!!


మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

నిష్పక్షమైన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES





రికాంలేని రిజిస్ట్రార్ల ఆమ్దానీ

బాబు చాలా గొప్పోడు ఆదాయానికి మించిన ఆస్తుల్లో పేరునోడు.!

➤మాజీ మంత్రి అండదండలతో ఎదిగాడు.!

➤అక్రమ రిజిస్ట్రేషన్ లను సక్రమం చేశాడు దండుకున్నాడు.!

➤ప్రస్తుతం ఆ శాఖ మంత్రి ఆ జిల్లా మంత్రి అవ్వడం వల్ల భయపడుతున్నాడు.!

➤ప్రభుత్వం మారడంతో "క్యూ" కడుతున్న "బాబు" బాధితులు.!

"కిరణ్" డైరెక్షన్‌లో "బాబు" నడిపిన అవినీతి క్రీడ.!

exclusive

త్వరలో



సోమవారం 1-04-2024 సంపుటి : 20 సంచిక : 3 పేజీలు : 10 రూ॥ 6.00


# రంగంలోకి దిగుతున్న రైతుల ధైర్యం



- ఎండిన పంటల పరిశీలనకు కేసీఆర్
- నేడు జనగామ,భువనగిరి జిల్లాల్లో పర్యటన
- పంటలు పరిశీలించి రైతులతో ముఖాముఖి

హైదరాబాద్,నేటిధాత్రి:
సాగునీరు అందక పంటలు ఎండిపోయి, అకాల వర్షాలతో దెబ్బతిని అల్లాడుతున్న రైతాంగానికి ధైర్యాన్ని నూరిపోసేందుకు బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు స్వయంగా రంగంలోకి దిగుతున్నారు. పలు జిల్లాల్లో ఎండిన పంటలను పరిశీలించి రైతులను ఓదార్చనున్నారు. ఆదివారం ఆయన నేరుగా రైతుల వద్దకు వెళ్లి, మీకు మేము అండగా ఉంటామన్న భరోసా కల్పించ నున్నారు. సూర్యాపేట, నల్లగొండ, జనగామ జిల్లాల్లోని పలు మండలాల్లో పర్యటించి, ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించనున్నారు. ఆదివారం ఉదయం 8:30 గంటలకు కేసీఆర్ ఎర్రవెల్లి నుంచి జిల్లాల పర్యటనకు రోడ్డు మార్గంలో బయల్దేరుతారు. జనగామ జిల్లాలోని ధరావత్ తండాకు ఉదయం 10:30 గంటలకు చేరుకుంటారు. అక్కడ ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించనున్నారు. 11:30 గంటలకు సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి మండలం, అర్వపల్లి మండలం, సూర్యాపేట రూరల్ మండలాల్లో పర్యటించి, ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించనున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు సూర్యాపేట రూరల్ మండలం నుంచి బయల్దేరి.. 1:30 గంటల వరకు సూర్యాపేట నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుకు చేరుకుంటారు. మధ్యాహ్నం 2 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులోనే లంచ్ చేయనున్నారు. 3 గంటలకు ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3:30 గంటలకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నుంచి నల్లగొండ జిల్లాకు బయల్దేరుతారు. సాయంత్రం 4:30 గంటలకు నిడమనూరు మండలానికి చేరుకుని ఎండిపోయిన పంటలను పరిశీలించనున్నారు. సాయంత్రం 6 గంటలకు నిడమనూరు నుంచి ఎర్రవెల్లికి బయల్దేరనున్నారు. రోడ్డు మార్గం గుండా ప్రయాణించి రాత్రి 7 గంటలకు కేసీఆర్ ఎర్రవెల్లికి చేరుకోనున్నారు.



## రేవంత్‌పై వసూళ్ల ఆరోపణలు

### బంజారాహిల్స్‌లో కేటీఆర్‌పై క్రిమినల్ కేసు

హైదరాబాద్,నేటిధాత్రి:
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదయింది. సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బత్తిన శ్రీనివాస్ రావు అనే కాంగ్రెస్ నేత హనుమకొండ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జీరో ఎఫ్ఐఆర్ నమోదుచేసిన హనుమకొండ పోలీసులు ఆ కేసును బంజారాహిల్స్ పీఎస్‌కు బదిలీ చేశారు. దీంతో కేటీఆర్‌పై ఐపీసీ 504, 505 (2) సెక్షన్ల కింద కేసు నమోదుచేశారు.
సీఎం రేవంత్‌రెడ్డి 2,500 కోట్లు కాంట్రాక్టర్లు, బిల్డర్ల వద్ద వసూలు చేసి ఢిల్లీకి పంపించారని కేటీఆర్ తప్పుడు ఆరోపణలు చేశారని, లోక్‌సభ ఎన్నికల తర్వాత బీజేపీలోకి వెళ్తాడని అబద్ధాలు చెప్పి సీఎం స్థాయి ని తగ్గించేలా మాట్లాడారని, తద్వారా ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్తున్నాయని పేర్కొన్నారు. కేటీఆర్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అందులో కోరారు.




## తస్మాత్ జాగ్రత్త

### ఇలా జరిగితే మీ ఫోన్ ట్యాప్ అయినట్లే!

1. ఫోన్ కాల్లో అసాధారణ శబ్దాలు రావడం
2. కెమెరా, మైక్రోఫోన్ వాటంతటవే ఆన్ అవ్వడం
3. బ్యాటరీ త్వరగా తగ్గిపోవడం
4. ఫోన్ ఉపయోగించనప్పటికీ యాక్టివిటీని చూపించడం.
5. ఫోన్లోని వెబ్సైట్స్ భిన్నంగా కనిపించడం.
6. వాడకపోయినా మొబైల్ బ్యాటరీ హీట్
7. మీకు విచిత్రమైన మెసేజ్లు రావడం ఎక్కడం
8. స్విచ్ ఆఫ్ చేసేందుకు ప్రయత్నిస్తే ఎక్కువ సమయం తీసుకోవడం

# ఓపిక పట్టండి... భవిష్యత్తు మనదే





హైదరాబాద్,నేటిధాత్రి:
కష్టకాలంలో పార్టీని విడిచిపెట్టిన వాళ్లను ఎట్టిపరిస్థితుల్లోనూ తిరిగి తీసుకోమని మాజీ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఇది పార్టీ తీసుకున్న నిర్ణయమని.. మనకు నష్టం చేసిన వాళ్లను వదిలిపెట్టేది లేదని తెలిపారు. లెక్కలు రాస్తున్నామని.. వడ్డీతో సహా తీర్చుకుంటామని అన్నారు. భవిష్యత్తు మనదేనని.. మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. అప్పటిదాకా ఓపిక పట్టాలని సూచించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలు, పార్టీ ప్రజాప్రతినిధుల సమావేశం శామీర్‌పేటలోని అరణ్య అతిథి గృహంలో జరిగింది.
ఈ సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. కే కేశవరావుకు ఏం తక్కువ చేశాం.. రాజ్యసభ పదవి ఇచ్చాం.. ఆయన కుమార్తెకు జీహెచ్ఎంసీ మేయర్ పదవి.. కుమారుడికి చైర్మన్ పదవి ఇచ్చామని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమీ లేదని విమర్శించారు. అన్ని ఉద్దెర పథకాలు మొదలుపెట్టి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల వల్ల పలు సంస్థలు దివాళా తీస్తున్నాయని చెప్పారు. ఎన్నికల ముందు అమలు కాని హామీలు ఇచ్చి ఇప్పుడు ఎందుకు అమలు చేయడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు నిలదీశారు.
కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రాష్ట్రంలో కరువు వచ్చిందని హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఎలా ఉండే.. ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలా ఉందో ఒక్కసారి ప్రజలు ఆలోచన చేయాలని సూచించారు. వచ్చిపోయే కరెంటుతో మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని అన్నారు. వడగండ్ల వాన వచ్చిన నష్టం జరిగితే కనీసం ఓదార్చడానికి సైతం ముఖ్యమంత్రి, మంత్రులకు తీరిక లేదని విమర్శించారు. దీన్నిబట్టే రైతులు అంటే ఈ ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో అర్థం చేసుకోవాలని సూచించారు. కొత్త పనులు మంజూరు చేయరు గానీ.. గతంలో మంజూరు చేసి జరుగుతున్న పనులను రద్దు చేయడం ఈ సీఎంకే చెల్లిందని హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లాలో రూ.150 కోట్ల విలువైన పనులు రద్దయినట్లు తెలిపారు. ఇలాంటి వాళ్లు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడగడానికి వస్తున్నారని మండిపడ్డారు. రద్దు చేసిన పనులపై గ్రామాల్లో చర్చపెట్టి ప్రజలు వివరించాలని అన్నారు. తమ ప్రాణం అడ్డుపెట్టి అయినా కార్యకర్తల వెంట ఉంటామని భరోసా ఇచ్చారు. భూకబ్జాలు చేసిన వారు మాత్రమే పార్టీ మారుతున్నారని హరీశ్‌రావు విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న ఈ పదేండ్లలో ఎవరినీ వేధించలేదని ఆయన తెలిపారు. కేసీఆర్ రాష్ట్ర గౌరవాన్ని నిలబెట్టారని అన్నారు. 50 ఏండ్లలో జరగని అభివృద్ధిని పదేండ్లలో చేసి చూపించిన నేత కేసీఆర్ అని కొనియాడారు.

## తెలంగాణలో జూనియర్ కళాశాలల విద్యాసంవత్సరం క్యాలెండర్ ఖరారు



హైదరాబాద్,నేటిధాత్రి:
రాష్ట్రంలో జూనియర్ కళాశాలల విద్యా సంవత్సరం (2024–25 ) క్యాలెండర్ ను తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి ప్రకటించింది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ కళాశాలలకు ఈ క్యాలెండర్ అమలు అవుతుందని స్పష్టం చేసింది. జూన్ 1 నుంచి ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరపు తరగతులు ప్రారంభమవుతాయని ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యదర్శి వెల్లడించారు.
అక్టోబర్ 6 నుంచి 13వ తేదీ వరకు దసరా సెలవులు, నవంబర్ 18 నుంచి 23వ తేదీవరకు హాఫ్ ఇయర్స్ ఎగ్జామ్స్, 2025 జనవరి 11 నుంచి 16వ తేదీ వరకు సంక్రాంతి సెలవులుంటాయని తెలిపారు. జనవరి 20 నుంచి 25వ తేదీ వరకు ప్రీ ఫైనల్ పరీక్షలు, ఫిబ్రవరి మొదటివారంలో ప్రాక్టికల్స్ పరీక్షలు, మార్చి మొదటి వారం థియరీ పరీక్షలు జరుగుతాయని వివరించారు. మార్చి 29వ తేదీన విద్యాసంవత్సరం క్యాలెండర్ ముగుస్తుందని పేర్కొన్నారు. 2023–24 విద్యా సంవత్సరానికి సంబంధించి 31 మార్చి నుంచి మే 31వ తేదీ వరకు వేసవి సెలవులు ఉంటాయని వెల్లడించారు.



## మెదక్ అభ్యర్థి రఘునందన్‌పై చింతా ఫిర్యాదు

మెదక్,నేటిధాత్రి:
బీజేపీ మెదక్ లోక్‌సభ అభ్యర్థి రఘునందన్‌రావుపై ఎన్నికల కమిషన్‌కు ఎమ్మెల్యే చింత్రా ప్రభాకర్ శనివారం ఫిర్యాదు చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ లోక్‌సభ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిలపై చేసిన వ్యాఖ్యలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఈసీ కార్యాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ రఘునందన్ రావుపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. పరుష పదజాలంతో ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని ఎన్నికల ప్రధాన అధికారి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంట కాసాల బుచ్చిరెడ్డి ఉన్నారు.



## రేవంత్ ఇంటివద్ద వ్యక్తి ఆత్మహత్యాయత్నం

హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నివాసం వద్ద ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం కలకలం రేపింది. అతను ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్యకు ప్రయత్నించాడు. ముఖ్యమంత్రి తనకు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని అతను ఈ చర్యకు పాల్పడ్డాడు. పోలీసులు అతనిని అడ్డుకొని అదుపులోకి తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీలోకి కొత్తగా వచ్చిన వారందరికీ ప్రాధాన్యం ఇస్తున్నారు.. తన లాంటి కాంగ్రెస్ కార్యకర్తలకు పార్టీలో ప్రాధాన్యత ఇవ్వడం లేదు. అందుకే ఆత్మహత్యాయత్నం చేసినట్లు భూపాలపల్లికి చెందిన కాంగ్రెస్ నేత కృష్ణ సాగర్ పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



## నియోజకవర్గం అభివృద్ధే మన లక్ష్యం

- పార్టీ మారినా ఫరవాలేదన్న కార్యకర్తలు
- కాంగ్రెస్‌లో చేరికపై అనుయాయులతో కడియం చర్చ
- కావ్యను ఆశీర్వదించాలని కార్యకర్తలకు వినతి
- పార్టీలో సమన్వయ లోపం ఉందన్న కావ్య
- పార్టీ శ్రేణులు ఎవ్వరూ సహకరించలేదని ఆరోపణ

హైదరాబాద్,నేటిధాత్రి:
భారాస నేతలు అయోమయంలో ఉన్నారని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆ

10 లో

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
01-04-2024 సోమవారం

# భార్యను భూతం, పిశాచి అని భర్త పిలవడం క్రూరత్వం కాదు

**పాట్నా, నేటిధాత్రి:**
భార్యను భూతం, పిశాచి అని భర్త పిలవడం క్రూరత్వం కాదని పాట్నా హైకోర్టు తెలిపింది. వైవాహిక సంబంధాలు లేదా దెబ్బతిన్న సంబంధాలలో భార్యాభర్తలు ఒకరినొకరు దుర్భాషలాడుకోవడం, అసభ్యకరమైన పదజాలం వాడటం సాధారణమేనని పేర్కొంది. దిగువ కోర్టు ఇచ్చిన తీర్పును రద్దు చేసింది. జార?ండ్‌కు చెందిన భర్త నరేష్ కుమార్, మామపై అతడి భార్య 1994లో నవాడా కోర్టును ఆశ్రయించింది. వరకట్నంగా కారును డిమాండ్ చేస్తున్నారని, దీని కోసం తనను మానసికంగా, భౌతికంగా హింసించారని ఆరోపించింది. కాగా, ఆ కేసు బీహార్‌లోని నలందా జిల్లా కోర్టుకు బదిలీ అయ్యింది. నరేష్, అతడి తండ్రికి కోర్టు ఏడాది జైలు శిక్ష విధించడంతోపాటు కోర్టు ఖర్చులు చెల్లించాలని ఆదేశించింది. వారిద్దరూ అదనపు సెషన్స్ కోర్టును ఆశ్రయించగా పదేళ్ల తర్వాత 2008లో వారి పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. ఈ మధ్యకాలంలో జార?ండ్ హైకోర్టు ఆ భార్యాభర్తలకు విడాకులు మంజూరు చేసింది. మరోవైపు నలంద జిల్లా కోర్టు జారీ చేసిన తీర్పును తండ్రీకొడుకులు పాట్నా హైకోర్టులో సవాల్ చేశారు. న్యాయమూర్తి బిబేక్ చౌదరి నేతృత్వంలోని సింగిల్ బెంచ్ ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. 21వ శతాబ్దంలో ఉన్నప్పటికీ విడాకులు పొందిన భార్యను ఆమె భర్త, మామ.. భూతం, పిశాచి పేరుతో వేధించారని ఇది కూర్రత్వమేనని ఆ మహిళ తరఫు న్యాయవాది వాదించారు. దీనిని ఖండించిన పాట్నా హైకోర్టు దిగువ కోర్టు ఇచ్చిన తీర్పును కొట్టివేసింది.




# తనిఖీలు జరిగినా, ఆగని మెడికల్ మాఫియా






- షో కాస్ నోటీసులు వచ్చాయా, లేక కాలయాపన కొరకేనా.!?
- అధికారి తనిఖీ చేసిన అనంతరం ఆ మెడికల్ లో అందరూ ఫార్మసిస్టులు గా మారిపోయిన వైనం.
- తెల్ల చిట్టి బిల్లు లేదు,నోటి మాటతోహా జ్వరనికి వందల మందులు,
- నేటి ధాత్రి నిఘాకు చిక్కిన మెడికల్ షాపుల భాగవతం.
- మాఫియా భాగవతం బయటపడుతుంది అని నేటి ధాత్రి పై ఆరోపణలు.

**మహాదేవపూర్, నేటిధాత్రి:** మహదేవ్పూర్ ఉమ్మడి మండలంలో మెడికల్ మాఫియా చేస్తున్న ఆగడాలను గత 20 రోజుల నుండి నిబంధనలకు విరుద్ధంగా ఔషధ విక్రయాలకు సంబంధించి. డ్రగ్ కంట్రోల్ అథారిటీ తోపాటు, రాష్ట్ర మరియు జాతీయ డ్రగ్ చట్టాలు ఆదేశాలకు తుంగలో తొక్కి కేవలం ఔషధాల విక్రయాలు లక్ష్యంగా ఒక మాఫియాగా ఏర్పడిన మెడికల్ నిర్వాహకులు అమాయక ప్రజలను చేస్తున్న మోసాలు ఔషధాలను అడ్డుపెట్టుకొని వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్న మాఫియా వ్యవహారాలను తెరపైకి తీసుకురావడం జరుగుతుంది. నేటి ధాత్రి కథనాలకు అధికారులు స్పందించి మెడికల్ షాపుల్లో తనిఖీలు చేయడం కూడా జరిగింది. కానీ మాఫియా మాత్రం ఎలాంటి భయం లేకుండా తనిఖీలు షోకాస్ నోటీసులను లెక్కచేయకుండా తమ ఆగడాలను మాత్రం కొనసాగిస్తుంది. ప్రజల పేద రోగుల ప్రాణాలను కాపాడుటకు నేటి ధాత్రి తన అక్షర గళాన్ని ప్రజల ముందుకు తీసుకువస్తే అసత్యపు ఆరోపణలతో అధికారులకు కార్యాలయాలకు బ్లాక్ మీనింగ్ చేయడం జరుగుతుందని ఆరోపణలు చేస్తూ వాస్తవాలను అణగదొక్కే ప్రయత్నం కూడా చేయడం జరుగుతుంది.హా కేవలం తెల్ల కాగితం పైనే ఎవరు రాశారు తెలవదు కానీ ఔషధాలు అందించి 300 రూపాయలు మరో మెడికల్ నోటి మాటతోనే జ్వరానికి 200 రూపాయల ఔషధాలను అందించి ఎలాంటి రసీదు ప్రిస్క్రిప్షన్ లేకుండానే ఇవ్వడం నేటి ధాత్రి నిఘాకు చెక్కింది. అంతేకాదు డ్రగ్ కంట్రోల్ అధికారి తనిఖీలు చేసిన మెడికల్ షాపుల్లోనే ఈ వ్యవహారం జరగడం ఆ మెడికల్ షాపులో మాత్రం గుర్తింపు పొందిన ఫార్మసిస్ట్ కాకుండా ఇంటికి సంబంధించిన ప్రతి ఒక్కరూ ఫార్మసిస్ట్ గా మారి ఔషధాలను అందిస్తూ నేటి ధాత్రి కెమెరాకు చిక్కడం జరిగింది. ఇలా ఉమ్మడి మండలంలోని అన్ని ఔషధ కేంద్రాల్లో ప్రస్తుతం ఇదే తీరు కొనసాగించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తూ అనేక అనుమానాలకు దారితీస్తుంది.

## తనిఖీల జరిగిన ,ఆగని మెడికల్ మాఫియా ఆగడాలు.

ఇక మండలంలో మెడికల్ మాఫియా ఆగడాలు ఆగి పరిస్థితిలో లేవు, ఒకవైపు మహాదేవపూర్ మండల కేంద్రంలో డ్రగ్ కంట్రోల్ అధికారులు ఈనెల 18వ తేదీన మెడికల్ షాపులను తనిఖీలు చేసి అప్పటికి కూడా మాఫియా లో ఎలాంటి మార్పు రాకపోవడం అధికారుల తనిఖీలు మెడికల్ మాఫియా కు మరింత బలాన్ని ఇచ్చే విధంగా చేశాయేమో అనే విధంగా ప్రస్తుతం కనబడుతుంది. మండలంలోని సూరారం అంబటిపల్లి గ్రామాల్లో సైతం మెడికల్ షాపుల నిర్వాహకులే డాక్టర్లుగా మారి రోగులను ఔషధాలతోపాటు చికిత్స కొరకు సలహాలు ఇస్తూ మెడికల్ స్టోర్ పక్కకు అలాగే వెనుకలు నదులను ఏర్పాటు చేసి చికిత్సలు కూడా కొనసాగించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. అంతేకాకుండా మనుషుల మందులే కాదు మూగజీవుల మందులను కూడా దిక్రయాలు చేయడం జరుగుతుంది. మహాదేవపూర్ మండలం రాష్ట్ర సరిహద్దు ప్రాంతానికి అనుకొని ఉండడంతో డ్రగ్ కంట్రోల్ అధికారుల నిఘ ఎక్కువ ఉండకపోవడం మెడికల్ మాఫియా పక్క రాష్ట్రాలకు సంబంధించిన వ్యక్తులను కూడా చికిత్స చేసి ఔషధాలను అందించే వరకు వెళ్ళింది. అధికారుల తనిఖీలు జరిగినప్పటికీ మెడికల్ మాఫియాలు మార్పు రాకపోవడం అదేవిధంగా స్వయ చికిత్స పద్ధతులను పాటిస్తూ ఔషధాలను అందించడం ఔషధాల కొనుగోలు విక్రయాలకు సంబంధించి నిబంధనలు పాటించకపోవడం, కనీస అనుమతులు అలాగే ఇన్ఫ్రాస్ట్రక్చర్ లాంటిది కూడా పాటించకుండా మెడికల్ మాఫియా యదేచ్ఛగా విక్రయాలు చేయడం చూస్తుంటే అధికారుల తనిఖీలు చర్యలు ఎప్పుడు అమలులోకి వస్తాయో ఒకవేళ అధికారుల ఆదేశాలలో జాప్యం ఈ మధ్యలో అనుకోని సంఘటన చోటు చేసుకుంటే దీనికి బాధ్యత ఎవరు వహిస్తారు అని అనేక అనుమానాలు కూడా ప్రజల్లో రాక తప్పడం లేదు.

## షో కాస్ నోటీసులు వచ్చాయా, లేక కాలయాపన కొరకేనా.!?

మహా మెడికల్ మాఫియా నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న మెడికల్ షాపులకు సంబంధించి జరుపుతున్న విక్రయాలు డ్రగ్ మరియు కాస్మోటిక్ చట్టాలకు తూట్లు పొడుస్తూ మహదేవ్పూర్ మండలంలోని ఔషధ విక్రయ కేంద్రాలు ఒక మాఫియాగా ఏర్పడి అమాయక ప్రజలను మోసం చేస్తూ విక్రయాలు జరుపుతున్న వ్యవహారాలకు సంబంధించి డ్రగ్ కంట్రోల్ అధికారులు ఈనెల 18వ తేదీ సోమవారం రోజున మండల కేంద్రంలోని నాలుగు మెడికల్ షాపులను సుమారు ఐదు గంటల పాటు తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనంతరం అధికారులు మెడికల్ షాపుల్లోని ఔషధ విక్రయాలకు సంబంధించి మెడికల్ షాప్ యొక్క ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ తోపాటు ఔషధాలు పొందుపరచుటకు టెంపరేచర్ సంపూర్ణ మెడికల్ స్టోర్ కు కావలసిన సదుపాయాల అలాగే ఇప్పటివరకు కొనుగోలు చేసిన ఔషధాలకు సంబంధించి రికార్డ్ తో పాటు విక్రయించిన ఔషధాలు వాటి వివరాల నమోదుకు ఔషధ అభిప్రాయాల్లో రిజిస్టర్ ఫార్మసిస్ట్ లైసెన్స్ పొందిన ఫార్మసిస్ట్ నాకు సంబంధించి అనేక అంశాలను పరిశీలించినట్లు తెలుస్తుంది. ఇక దీనికి సంబంధించి వివరణ ఇవ్వాలని డ్రగ్ కాస్మోటిక్ యాక్ట్ 1940 షోకాస్ నోటీసులను జారీ చేసినట్లు సమాచారం. ఇక ప్రస్తుతం సోకాస్ నోటీసుల వ్యవహారానికి వస్తే సుమారు అధికారులు తనిఖీలు చేపట్టి 12 రోజులు పూర్తి కావడం జరిగింది. అసలు శోకాస్ నోటీసులు జారీ చేయడం జరిగిందా లేక కేవలం షోకాస్ నోటీసు పేరుతో కాలయాపన చేయడం జరుగుతుందా అని అనుమానాలకు సాక్షాలు ప్రస్తుతం మెడికల్ మాఫియా తీరును చూస్తే అర్థమవుతుంది. అధికారులు తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకుంటారా లేదా అనే విషయాన్ని చర్చిస్తే ప్రజా ఆరోగ్య వ్యవహారానికి సంబంధించి అధికారులు నిర్లక్ష్యం వహించే పరిస్థితి ఉండదని మండల ప్రజలు భావించడం జరిగింది అనడంలో సందేహం లేదు. మరి డ్రగ్ కంట్రోల్ శాఖ మండలంలో మెడికల్ షాపులకు ముందుగా తాళం వేసి లైసెన్సు రద్దు చేసే విధంగా వ్యవహరిస్తున్న మెడికల్ మాఫియాను నోటీసులు జారీ చేయడం అనంతరం రోజులు గడుస్తున్నప్పటికీ చర్యలు తీసుకోకపోవడం పై నోటీసు పేరుతో అధికారులు కాలయాపన చేస్తున్నారన్న వార్తలు ప్రజల్లో రాక తప్పడం లేదు.

## అధికారి తనిఖీ చేసిన అనంతరం ఆ మెడికల్ లో అందరూ ఫార్మసిస్టులు గా మారిపోయిన వైనం.

చరిత్రను తిరగ రాసిన మహా మెడికల్ మాఫియా అక్రమాలపై అధికారుల చర్యలు తనిఖీలు విచారణ లాంటి చేపట్టినప్పుడు ఆయా విచారణ చేపట్టిన వాటికి వ్యవహరిస్తున్న వారు తమపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు అని భయంతో లను లో పడి వారు చేసిన తప్పులను తిరిగి చేయకుండా దారులను వెతుక్కనే ప్రయత్నంలో ఉంటారు అనేది ప్రస్తుత సమాజానికి తెలుసు. కానీ మహా మెడికల్ మాఫియా దీనికి విరుద్ధంగా ఒక చరిత్రనే సృష్టించింది. మండల కేంద్రంలోని మహాదేవపూర్ మండల కేంద్రంతో పాటు సూరారం అంబటిపల్లి గ్రామాల్లో ఉన్న మెడికల్ మాఫియా మరింత దూకుడు పెంచింది. వాటిలో తాజాగా ఈనెల 18వ తేదీ మెడికల్ ట్రక్ అధికారులు తనిఖీలు చేపట్టిన శ్రీమాతా మెడికల్ స్టోర్ అధికారుల తనిఖీ అనంతరం మెడికల్ షాప్ యజమాని కుటుంబమంతా ఫార్మసిస్టులుగానే మారిపోవడం జరిగింది. యజమాని కుటుంబంలో ఉన్న పిల్లలనుండి మొదలుకొని పెద్దల వరకు అందరూ ఔషధాలను రోగులకు అందించడం జరుగుతుంది. శ్రీ మాత మెడికల్ స్టోర్ రిజిస్టర్ ఫార్మసిస్ట్ అగ్రిమెంట్ చేసిన వ్యక్తి ప్రత్యక్షంగా ఉండి ఔషధాలను విక్రయిస్తున్నాడా అనే విషయానికొస్తే ఫార్మా లైసెన్స్ రిజిస్ట్రేషన్ లో కిరాయి తీసుకొని అగ్రిమెంట్ లెటర్ ద్వారా కొనసాగుతున్న ఈ తతంగమంతా యావత్ మెడికల్ మాఫియాలో తప్పే కాదు అనే విధంగా కొనసాగుతుంది. రిజిస్టర్ చేసుకున్న వ్యక్తి ప్రత్యక్షంగా ఉండి లేదా వారి స్థానంలో ఇతర వ్యక్తి రిజిస్టర్ ఫార్మసిస్ట్ అయి ఉండి అగ్రిమెంట్ ద్వారా ఔషధాలను విక్రయించాల్సి ఉన్నప్పటికీ ఇటు ఫార్మా లైసెన్స్ కు రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తి కూడా కిరాయి సర్టిఫికెట్ తో పాటు ఔషధ అభిప్రాయాలకు సంబంధించి అగ్రిమెంట్ చేసుకున్న వ్యక్తి కూడా ప్రతి నెల 1500 నుండి 2000 రూపాయల వరకు తీసుకునేవారే, ఇక ఏముంది మెడికల్ యజమాని కుటుంబంలో ఎవరు అయినా ఔషధాలు విక్రయించొచ్చు ఎవరు అడిగే పరిస్థితి ఉండదు . ఇది ప్రస్తుతం మహా మెడికల్ మాఫియాలో నడుస్తున్న ప్రసంగం. అంతా కిరాయి కాబట్టి కిరాణం కొట్టుళ్ల ఔషధ అభిప్రాయ కేంద్రాలు గెలవడానికి ప్రధాన కారణం ఇదే.

## తెల్ల చిట్టి బిల్లు లేదు,నోటి మాటతో జ్వరనికి వందల మందులు.
## నేటి ధాత్రి నిఘాకు చిక్కిన మెడికల్ షాపుల భాగవతం.

తాజాగా శ్రీమాతా మెడికల్ స్టోర్ చిన్నారులు సైతం ఔషధాలను విక్రయిస్తూ నేటి రాత్రి కెమెరాకు చిక్కడం జరిగింది. సెక్షన్ 65 9%ఋ% తో పాటు ఎన్ డి పి ఎస్ నిబంధనలు ఉలంగించి విక్రయాలు జరుపుకోవడం ఆందోళన కలిగించే విషయాన్ని సూచిస్తుంది. నేటి ధాత్రి రోగులను ప్రిస్క్రిప్షన్ తో పాటు వారి సమస్యను అడిగి తెలుసుకోగా సాధారణ వైరల్ జ్వరం రావడం జరిగింది దానికి 200 రూపాయల మందులను ఇచ్చారు కానీ ఇలాంటి బిల్లు రసీదు తమ ఇవ్వలేదని తెలపడం జరిగింది. ఈ మెడికల్ షాప్ డ్రగ్ కాస్మోటిక్ యాక్టులకు విరుద్ధంగా కుటుంబమంతా ఫార్మసిస్టులుగా ఏర్పడి మెడికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డి సి జి ఐ ,నిబంధనలకు వ్యతిరేకంగా మెడికల్ స్టోర్ పక్కన క్లినిక్ నువ్వు కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అధికారుల తనిఖీల అనంతరం ఈ మెడికల్ షాప్ పై చర్యలు ఏమి తీసుకున్నారు షోకాస్ నోటీస్ అందించడం జరిగిందా అధికారులు తనిఖీ చేసి చర్యలు తీసుకుంటారని ఈ మెడికల్ షాప్ వ్యవహారం చూస్తే ఎలాంటి భయం అనేది కనబడడం లేదు. అంతేకాకుండా మండల కేంద్రంలోని వర్షిని మెడికల్ స్టోర్ తెల్ల కాగితంపై ఎలాంటి డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ఈనెల 20వ తేదీన 300 రూపాయల మంధులను రోగికి విక్రయించి బిల్లు మాత్రం ఇవ్వలేదు. ఇలా మెడికల్ మాఫియా అర్హత కలిగిన డాక్టర్ రిస్క్రిప్షన్ లేకుండానే స్వీయ వైద్యం చేస్తున్నారని చెప్పడానికి దీనికంటే ఎక్కువ సాక్షాలు అవసరం లేదు. ఈ రెండు మెడికల్ షాపుల్లో డ్రగ్ కంట్రోల్ అధికారులు ఈనెల 18వ తేదీన తనిఖీలు చేయడం కూడా జరిగింది. ఇలా మండల కేంద్రం తో పాటు మండలంలోని సూరారం అంబటిపల్లి గ్రామాల్లో మెడికల్ యజమానులే వైద్యులుగా వారి స్వయ వైద్యం తో పాటు డ్రగ్ హాకింగ్ లకు పాటుపడుతున్నప్పటికీ డ్రగ్ కంట్రోల్ అధికారులు తక్షణ చర్యలకు ఎందుకు ఆదేశించడం లేదనేది అర్థం కాని పరిస్థితి.

## మాఫియా భాగవతం బయటపడుతుంది అని నేటి ధాత్రి పై ఆరోపణలు

ఇక మహా మెడికల్ మాఫియా గుట్టు రట్టు చేస్తున్న నేటి రాత్రి పై ఆరోపణలు చేయడంలో కూడా మెడికల్ మాఫియా ఒక అడుగు ముందుకే వేసింది. మండలంలో మెడికల్ మాఫియా చేస్తున్న ఆగడాలు ఫిదా అమాయక ప్రజల జీవితాలతో చెలగాటం మండల ప్రజలకు వాస్తవాలు తెలుస్తున్న క్రమంలో ఒకవైపు అధికారుల తనిఖీలు ఔషధ విక్రయాలకు సంబంధించిన వాస్తవాలను నేటి ధాత్రి ప్రజల ముందుకు తీసుకువస్తూ ప్రజల మరియు రోగుల ప్రాణాలను కాపాడే విధంగా ప్రజలు తమ రోగానికి కేవలం ప్రభుత్వ ఆసుపత్రి తో పాటు అర్హత కలిగిన వైద్యునికి సంప్రదించాలని తెలియపరుస్తూ మెడికల్ మాఫియా సియా వైద్యం తో పాటు డ్రగ్ హాకింగ్ అధిక ధరలో మందుల విక్రయాలు హైడోస్ మందులను అందిస్తూ రోగులకు తమ వద్ద ఔషధాలను కొనుగోలు చేసే విధంగా తమ వైపు తిప్పుకుంటుందని సాధారణ జరానికి కూడా 600 ఎంజిలు ఇలాంటి ప్రిస్క్రిప్షన్ లేనప్పటికీ కూడా నోటి మాటతో వందల రూపాల ఔషధాలను విక్రయిస్తూ రోగుల జేబులను ఖాళీ చేయడంతో పాటు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని మెడికల్ మాఫియా కనీస అర్హత లేకుండా రాష్ట్ర మరియు జాతీయ డ్రగ్ కాస్మోటిక్ యాక్ట్ మరియు రూల్స్ లను తుంగలో తొక్కి ఔషధ అభిప్రాయాలు జరుపుతున్నారని ప్రజల ముందు అలాగే అధికారుల దృష్టికి తీసుకు వస్తున్న క్రమంలో నేటి ధాత్రి అక్షరాలను తొక్కే విధంగా మాఫియా గుట్టు రట్టు చేయకుండా ఉండుటకు నేటి ధాత్రి పై అధికారులకు అలాగే హైదరాబాద్ నేటి ధాత్రి కార్యాలయానికి ఫోన్ చేసి అసత్యపు ఆరోపణలు చేస్తూ నేటి ధాత్రి గలాన్ని తొక్కే ప్రయత్నం చేయడం జరుగుతుంది. కానీ నేటి ధాత్రి పేద ప్రజల మరియు రోగుల ప్రాణాలను రక్షించుటకు కంకణం కట్టి మహాదేవపూర్ మండలంలో మహా మెడికల్ మాఫియా ఆగడాలను అరికట్టడంలో వెనుకడుగు వేయకుండా ఈ నెల ఆరవ తేదీ నుండి వరుస కథనాలతో అధికారుల్లో చలనం తో పాటు ప్రజల్లో మెడికల్ మాఫియా వాస్తవాలను తెరపైకి తీసుకురావడంలో వెనకడుగు వేయకుండా తన అక్షర పోరాటాన్ని సాగించడం జరుగుతుంది. కానీ మాఫియా ఇప్పుడు కనీసం డ్రగ్ అనే పదానికి కూడా మత్తులకు తెలియని వారు ఔషధ అభిక్రియ కేంద్రాలను కొనసాగిస్తున్నారంటే పేద ప్రజల రోగుల ప్రాణాలకు ఎంత ముప్పు ఉందో అర్థమవుతుంది. ఉమ్మడి మండల ప్రజలు నేటి ధాత్రి కథనాలను చదివి వాస్తవాలను అర్థం చేసుకొని చెమటూర్చి సంపాదించిన రూపాలను మెడికల్ మాఫియా కు కట్ట పెట్టొద్దని మండల కేంద్రంలో సామాజిక ఆసుపత్రి అర్హత కలిగిన డాక్టర్లు ఉచిత మందులను అందించడం జరుగుతుందని అలాగే మండలానికి సంబంధించిన ప్రజలకు అధిక రోగాలకు సంబంధించిన ఇబ్బందులు ఎదురైన క్రమంలో ప్రభుత్వ ఉన్నత ఆసుపత్రి భూపాలపల్లి లేదా మహాత్మా గాంధీ ఆసుపత్రి వరంగల్ లాంటి ఆసుపత్రులకు ఆశ్రయించి తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని కోరడం జరుగుతుంది. ఇక మహా మెడికల్ మాఫియా కు సంబంధించి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని చెప్పడానికి సందేహ పడాల్సిన అవసరం లేదు. డ్రగ్ కాస్మోటిక్ యాక్ట్ 1940 19 రూల్ 1945 తోపాటు స్టేట్ ఫార్మసీ చట్టం 1948 ఫార్మసీ యాక్ట్ 1947 సెక్షన్ 42 ఏ రూల్ 65 చట్టాలకు అనుకూలంగా మహా మెడికల్ మాఫియా కు సంబంధించి మండలంలోని అన్ని మెడికల్ షాపులు తక్షణమే వారి లైసెన్సులను తొలగించి సుమారు 6 నుండి రెండు సంవత్సరాల వరకు మెడికల్ షాపుల మూసివేతతో పాటు మెడికల్ నిర్వాహకులపై క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1973 2జి సెక్షన్ 2 హెచ్ సెక్షన్ 94 లు అమలు చేసి వెహికల్ మాఫియా పై చర్యలు తీసుకోవాలని యావత్ మండల ప్రజలు కోరడం జరుగుతుంది.

# ఎంపీడీవో రామయ్య సేవలు అభినందనీయం



**చిట్యాల, నేటి ధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి వేల్పు కొండ రామయ్య సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా. శనివారం కలెక్టరేట్ లో పదవి విరమణ చేయుచున్న చిట్యాల ఇంచార్జి ఎంపిడిఓ రామయ్య పదవి విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ 36 సంవత్సరాలు పాటు రామయ్య వివిద హెూదాలలో పని చేసి ప్రజల మన్ననలు పొందారని చెప్పారు. ప్రజా సేవలో సుదీర్ఘ కాలం సేవలందించిన రామయ్య ఎందరికో ఆదర్శప్రాయంగా నిలిచారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈఓ విజయలక్ష్మి, సీపీఓ శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# 75 వేల విలువ చేసే హ్యాష్ ఆయిల్ సీజ్




**మేడ్చల్ మల్కాజ్‌గిరి, నేటిధాత్రి:**
దుండిగల్ పోలీసు స్టేషన్ పరిధిలో హ్యాష్ ఆయిల్ విక్రయిస్తున్న ఓ యువకుడిని బాలానగర్ ఎస్‌వోటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ యువకుడి వద్ద రూ. 75,200 విలువ చేసే 94 గ్రాముల హ్యాష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆయిల్‌ను హిమాచల్‌ప్రదేశ్ నుంచి తీసుకొచ్చినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఒక్కో గ్రామును రూ. 8 వేలకు కాలేజీ విద్యార్థులకు విక్రయిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు కనగల ఉదయ్ కుమార్(29) వృత్తి రీత్యా డాగ్ బ్రీడర్ అని తేలింది. దుండిగల్ పరిధిలోని మల్లంపేట్ ఎస్సార్కే హెూమ్స్‌లోని విల్లా నెంబర్ 12లో నివాసముంటున్నట్లు పేర్కొన్నారు. ఉదయ్ నుంచి డిజిటల్ వెయిటింగ్ మెషీన్, రూ. 11 వేల నగదు, మొబైల్ ఫోన్‌ను సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

# ప్రభుత్వ కార్యాలయంలోకి రిజిస్ట్రేషన్ కోసం వస్తే ఆఫీస్ లో పనులు చేయించుకుంటారా



**కొడిమ్యాల, (నేటిధాత్రి):**
జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో,కొడిమ్యాల మండల తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది. రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన రైతు మల్లేశంకు, చాయితర్మాస్, వాటర్ క్యాన్, ఇచ్చి చాయి, నీళ్లు తెమ్మని ఆదేశిస్తున్నారు. మండల ఆఫీసులో సీసీ కెమెరాలు ఉన్న ఇట్లాంటి సంఘటనలు, చూసి చూడనట్టు ఉంటున్నారా, చూస్తా లేరా అనేది గమనార్ధంగా మారింది. ఇట్లాంటి సంఘటనలు జరగకుండా అధికారులు చూడాలని ప్రజలు అనుకుంటున్నారు.

# అంబేద్కర్ 133వ జయంతి వేడుక కార్యక్రమం కరపత్రం విడుదల



**భద్రాచలం నేటిధాత్రి:**
ఏజెన్సీ ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 14ననిర్వహించే అంబేద్కర్ 133వజయంతి కార్యక్రమ కరపత్రాలను స్థానిక భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లంవెంకట్రావు చేతుల మీదుగా ఆయన స్వగృహంలో విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా ఏజెన్సీ ప్రజా సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కనకం శ్రీమన్నారాయణ మాట్లాడుతూ అంబేద్కర్ సెంటర్ ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు హాజరవుతున్నట్లు తెలిపారు కరపత్రం విడుదల కార్యక్రమంలో గొల్లపల్లి నాగరాజు, కోటుమర్తి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
01-04-2024 సోమవారం

## వరంగల్-1 డిపోలో డయల్ యువర్ డి.ఎం కార్యక్రమం



**వరంగల్, నేటిధాత్రి :**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వరంగల్-1 డిపోలో ప్రయాణికుల సౌకర్యార్ధం కోసం ఈ నెల 31(నేడు) ఆదివారం డయల్ యువర్ డి.ఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ వంగల మోహన్ రావు తెలిపారు. బస్సు సర్వీసుల పట్ల ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు 9959226047 ఫోన్ నంబరులో సంప్రదించాలని కోరారు. హైదరాబాద్,నిజమాబాద్,సిద్ధిపేట, పాలకుర్తి,తరిగొప్పుల రూట్లలో ప్రయాణించే ప్రయాణికులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సలహాలు, సూచనలు తెలియ జేయవలసిందిగా డిపో మేనేజర్ కోరారు. ఈ రూట్లలో ఏమైనా సమస్యలు ఉంటె నేరుగా 9959226047 ఫోనులో సంప్రదించాలని డిపో మేనేజర్ మోహన్ రావు కోరారు.

## రైల్వే ప్రమాదాలపై అవగాహన



**నడికూడ, నేటిధాత్రి:**
దేశంలో ఎక్కడో ఒకచోట ఏదో ఒక రోజు రైల్వే గేట్ల వద్ద ప్రమాదాలు జరుగుతూ ఉంటాయని, మనం నిత్యం పేపర్లో, టీవీలలో చూస్తూ ఉంటాము. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండడం కోసం నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నో బ్యాగ్ డే సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయిడు అచ్చ సుదర్శన్ రైల్వే గేట్ల వద్ద జరిగే ప్రమాదాలను నివారించేందుకు విద్యార్థులకు ప్రత్యక్షంగా నాటకీ కరణం ద్వారా చూపించి ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన చేయించడం జరిగింది. పాఠశాలలోనే రైల్వే ట్రాక్‌ను ఏర్పాటు చేసి, విద్యార్థులను ఒక ట్రైన్‌గా, తోటి విద్యార్థులను ట్రైన్ వస్తున్నప్పుడు గేట్ దాటుతున్నట్టుగా నాటకీకరణ చేపించి ప్రమాదాలు జరుగుతున్న తీరును కండ్లకు అద్దం పట్టే విధంగా చేయించడం జరిగింది. ట్రైన్ వస్తున్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించి చెప్పడం జరిగింది. ఇలా ప్రత్యక్ష బోధన కలిగించడం ద్వారా విద్యార్థుల్లో జీవితాంతం మర్చిపోకుండా ఉండే విధంగా ఉపయోగపడడమే కాకుండా రైల్వే గేట్ల వద్ద జరిగే ప్రమాదాలను వారి తల్లిదండ్రులకు కూడ అవగాహన కల్పిస్తారని, అనే వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. నో బ్యాగ్ డే సందర్భంగా విద్యార్థులను ఫీల్డ్ ట్రిప్స్ తీసుకువెళ్లడం, అదేవిధంగా ప్రత్యక్ష అనుభవాన్ని విద్యార్థుల్లో కలిగించడం ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్,ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి చేస్తున్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వంలో జలాలతో కళకళ

# కాంగ్రెస్ ప్రభుత్వంలో జనమంతా విలవిల

- కాంగ్రెస్ పాలనలో రైతన్నలు ఆగమైతున్నరు
- కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా
- అధికారం ఎవ్వరికి శాశ్వతంకాదు
- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి





**పరకాల, నేటిధాత్రి :**
హన్మకొండ జిల్లా పరకాల నియోజకవర్గ కేంద్రంలోని ఎఫ్ జే గార్డెన్స్ లో శనివారం రోజున పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల బీఆర్ఎస్ కార్యకర్తలను,నేతలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నివేళాల అండగా ఉంటా ఎవరూ అధైర్యపడవద్దని,ఎవర్కి అధికారం శాశ్వతం కాదని,వందరోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని ప్రజల తరపున ఎన్నికల హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ పై కొట్లాడుదాం మని పదేండ్లలో తెలంగాణలో ఏ ఒక్కరోజు రైతన్నల ఆత్మహత్యలు జరిగిన సంఘటనలు లేవని మూడు నెలల్లోనే రైతన్నల ఆత్మహత్యలు ఆటో డ్రైవర్స్ ఆత్మహత్యలు నీళ్లు లేక పంటపోలాలు ఎండిపోతున్నాయన్నారు. పరిపాలనను గాలికి వదిలేసి బీఆర్ఎస్ నేతలను ఎమ్మెల్యేలను కొనేపనిలో కాంగ్రెస్ ఉందని తెలంగాణ ప్రజలు చైతన్యవంతులు ప్రజలు అన్ని గమనిస్తున్నారు. పదేండ్లు అధికారాన్ని అనుభవించి ఎమ్మెల్యేలుగా ఉండి ఇప్పుడు అధికార కాంక్షకోసం పదవుల కోసం పార్టీలు మారుతున్నారు. ఏడాదిలోనే కాంగ్రెస్ లోనే సంక్షోభం ఏర్పడుతుందని ఆ పార్టీ నేతలే చెబుతున్నారు. ప్రజల సమస్యలను గాలికొదిలేసి బీఆర్ఎస్ నేతలపై,కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేదించడమే పనిగా పెట్టుకున్నారు. పదేండ్లలో మేము ప్రజలకోసం తప్పా ప్రతిపక్ష పార్టీల నేతలను కానీ కార్యకర్తలను కానీ వేధించిన సంఘటనలు లేవని పదేండ్లలో ప్రతి ఇంటికి తాగునీళ్లు ప్రతి ఎకరాకు సాగునీళ్లు. కళ్యాణ లక్ష్మీ రైతుబంధు కింద ఎకరాకు పదివేలు ఇచ్చాము ఆసుపత్రులు జిల్లా కలెక్టర్ కార్యాలయాలను మెడికల్ కాలేజీలను నిర్మించామన్నారు. పదేండ్లలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా తీర్చి దిద్దితే కాంగ్రెస్ మాత్రం మూడు నెలల్లోనే దిగజార్చింది స్థానిక ఎమ్మెల్యే పరకాల నియోజకవర్గంలో మంజూరు అయిన రోడ్లన్నీ రద్దుచేశారని అన్నారు. ఎమ్మెల్యేకి చిత్తశుద్ధి ఉంటే 100 పడకల హాస్పిటల్ నిర్మాణం పూర్తి చెయ్యండి. మంజూరైన రోడ్ల పనులు ప్రారంభించండి. ఎండిపోతున్న పంటపొలాలకు నీరందించండని అన్నారు. పార్టీని వీడిన వారితో మనకు నష్టం ఏమీలేదు పరకాల నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు,కార్యకర్తలు ఎవరూ అధైర్యపడకండని జెండా మోసే ప్రతి కార్యకర్తలు నేను అండగా ఉంటానని పదేండ్లు అధికారంలో ఉన్నాము ఏడాది లేకపోతే ఏమి కాదని మీకు ఏ కష్టమొచ్చిన నేను అందుబాటులో ఉంటానని అన్ని విధాలుగా తోడుంటానని మాది రాజకీయ కుటుంబం కాదని నేను పదవులకోసమో అధికారంకోసమో రాజకీయాల్లోకి రాలేదని నేను ప్రజల కోసం ప్రజల సంక్షేమం కోసం వచ్చానని నేను పార్టీ మారుతున్నానని కొంత మంది దుష్ప్రచారం చేస్తున్నారు అలాంటివి మానుకోవాలని హెచ్చరిస్తున్నా తెలంగాణ తెచ్చిన నాయకులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వెంట ఉంటా పార్టీ మారాల్సిన అవసరం నాకు లేదని బి.ఆర్ ఎస్ పార్టీని వీడిన వారే పశ్చాత్తాప పడే రోజులు దగ్గరే ఉన్నాయని అన్నారు.
ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మండల,పట్టణ కమిటీల నాయకులు,మహిళ నాయకురాళ్లు,యూత్ నాయకులు,వివిధ గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మోకుదెబ్బ నాయకులు



**నర్సంపేట, నేటిధాత్రి :**
దుగ్గొండి మండలం నాచినపల్లి గ్రామానికి చెందిన నాగేల్లి సరోజన -సాంబయ్య గౌడ్‌ల కూతురు ఆలేఖ్య గౌడ్ తో పాలకుర్తికి చెందిన గిలకత్తుల వెంకటేష్ గౌడ్ తో శనివారం వివాహం జరిగింది. ఈ వివాహనికి వరంగల్ ఉమ్మడి జిల్లా మన తెలంగాణా దిన పత్రిక బ్యూరో చీఫ్ కామగోని శ్రీనివాస్ గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర నాయకులు సొల్తీ సారయ్య గౌడ్,సీనియర్ జర్నలిస్ట్ రడం శ్రీనివాస్ గౌడ్, రిటైర్డ్ ఎమ్మార్వో బండి బిక్షపతి,జెఏసీ నాయకులు సాంబరాతి మల్లేశం,బీజేవైఎం రాష్ట్ర నాయకులు సొల్తీ రవి గౌడ్, సొల్తీ సాంబయ్య గౌడ్,గండు రవి గౌడ్, బాల్నే రాజు గౌడ్, సొల్తీ అనిల్ గౌడ్, గండు రవి గౌడ్, గండు విజయ్ గౌడ్, కక్కేర్ల శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి సమస్య రానీయవద్దు

### గ్రామాల్లో త్రాగునీటి సరఫరాను పరిశీలన : మిషన్ భగీరథ మల్లేశ్



**శాయంపేట, నేటిధాత్రి:**
శాయంపేట మండలంలోని గంగిరెని గుడెం, సూర్యనాయక్ తండా, అరేపల్లీ, కాట్రపల్లీ, రాజుపల్లీ గ్రామాల్లో మిషన్ భగీరథ అధికారులు శనివారము పర్యటి ంచినారు. మండలంలోని అన్ని గ్రామా లకు నీటి ఎద్దడి లేకుండా వచ్చే ఎండా కాలం దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక ప్రణా ళికలు సిద్ధం చేసినట్టు అధికారు లుపేర్కొన్నారు. మిషన్ భగీరథ ఎస్ ఈ మల్లేశ్ మాట్లాడుతూ రానున్న వేసవిలో గ్రామాల్లో ఎక్కడ తాగునీటిసమస్య రానీయ వద్దని ఆదేశించారు..పలు గ్రామాల కార్యదర్శులకు గ్రామాల్లో నీటి సమస్యలు తలెత్తకుండా గ్రామాల్లో మిషన్ భగీరథ నీటిని ప్రతి ఇంటికి అందించేవిదంగా చర్యలు తీసుకోవాలని సూచించారు మరియు గ్రామాల్లో ఉన్నటువంటి అన్ని చేతి పంపులను వాడకంలోకి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ డి. ఇ.ఇ చంద్రు నాయక్, ఎంపిడిఓ ఎ.ఫణిచంద్ర, ఎ. ఇ. ఇ ఎన్.వెంకటేశ్ మరియు పంచయత్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి చెందిన బ్యాంక్ అకౌంట్‌లను

# ఫ్రీజ్ చెయ్యడం అప్రజాస్వామ్యం

### -వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు జక్కి శ్రీకాంత్



**వర్ధన్నపేట, నేటిధాత్రి:**
బీజేపీ ప్రభుత్వం రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయడం కోసం కుట్రలో భాగంగానే కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఏఐసీసీ యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ అకౌంట్లను ఫ్రీజ్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు జక్కి శ్రీకాంత్ అన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని బలిపీఠం వైపు నెట్టేస్తుందని ఇష్టమునుసారంగా ఇన్కమ్ టాక్స్ సిబిఐ ఈడీలను ఉపయోగించుకొని రాజకీయ పార్టీలపై రాజకీయ నాయకులపై కుట్రపూరితమైన చర్యలు చేయడం రాజ్యాంగానికి విరుద్ధమని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ఎన్నికల ముందు ఆర్థికంగా బలహీనపరచాలని చూస్తున్నారని కానీ దేశ ప్రజలు మొత్తము రాహుల్ గాంధీని ప్రధాని చేయడం కోసం సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు సుప్రీంకోర్టు ఎలక్ట్రోడ్ బాండ్లను అడిగినప్పుడు జాప్యం చేసింది బిజెపి ప్రభుత్వమేనని ఆ ఎలక్ట్రోల్ బాండ్ సమాచారంపై విచారణ జరపాలని, బిజెపి పార్టీకి వచ్చిన ఎలక్ట్రోల్ బాండ్లపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై ఎలక్షన్ కమిషన్ స్పందించకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీని ఇబ్బంది పెట్టేందుకు మోడీ ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన శ్రీ రాహుల్ గాంధీ పైన ఎన్నో కేసులు పెట్టి వేధించింది చూసినం భారత్ జోడో యాత్ర మరియు నాయ్ యాత్ర ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రజల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యల పరిష్కారం కోసం పరితపిస్తున్న రాహుల్ గాంధీ దేశ ప్రజలు ప్రధానిగా చూడాలని అన్నారు వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమి గెలిచే అవకాశాలు చాలా ఉన్నాయి దానిని ఏ విధంగానైనా దెబ్బకొట్టాలని కాంగ్రెస్ పార్టీ ఆర్థిక మూలాల పైన దాడి చేస్తున్నారు ప్రజాస్వామ్యవాదులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దీన్ని పూర్తిగా ఖండిస్తున్నాం అని అన్నారు.

## వరంగల్ లోక్ సభ ఎంపీ ఇండిపెండెంట్

# అభ్యర్థిగా బొచ్చు రాజు స్వేరో



**పరకాల, నేటిధాత్రి :** రాజకీయాలపై ఆసక్తితో పరకాల మున్సిపాలిటీ పట్టణంలో 19వ వార్డు నుండి ఇండిపెండెన్స్ గా పోటీ చేసిన బొచ్చు రాజు సేర్వో గత కొన్ని సంవత్సరాల నుండి విద్యార్థుల సమస్యలపై పోరాడుతూ విద్యార్థి దశ నుండి రాజకీయ నాయకులుగా ఎదిగి ఈరోజు వరంగల్ లోక్ సభ ఎంపీ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేయనున్నారు ఎస్సీ సామాజిక వర్గం నుంచి స్వచ్ఛంద పోటీ చేయడానికి గతంలో మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపుకు దగ్గరగా పరకాల మున్సిపాలిటీ పట్టణ ప్రజలు నన్ను ఒక అభ్యర్థిగా ప్రకటించిన గత ఎన్నికల్లో ఓటమిపాలైన సంగతి తెలిసిందే. ఈసారి వరంగల్ లోక్ సభ స్థానానికి పోటీ చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. పరకాల మున్సిపాలిటీ ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలవగా,బొచ్చు రాజు సేర్వో మూడో స్థానంలో నిలిచారు. ఆ ఎన్నికల తర్వాత ఆయన విద్యార్థుల ప్రజా సమస్యలపై పోరాడుతూ రాజకీయాన్ని వదిలిపెట్టకుండా ప్రజాసేవ చేయడానికి అంకితమయ్యారు. అయితే,వచ్చే లోక్ సభ ఎన్నికల్లో ఆయన ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటికి సిద్ధమయ్యారు. మళ్లీ వరంగల్ నుంచి బరిలో దిగుతున్నారు. అనే సందేహాలు రాజకీయ వర్గాల్లో నెలకొన్నాయి జిల్లాలో పర్యటిస్తున్న ఆయన తన రాజకీయ భవిష్యత్ పై స్పష్టతనిచ్చే ప్రయత్నం చేశారు. వచ్చే లోక్ సభ ఎంపీ ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఎన్నికల్లో తాను పోటీ చేస్తానని స్పష్టం చేశారు. అయితే ఏ పార్టీలో చేరబోనని, స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగుతానని వెల్లడించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో విద్యార్థి దశ నుండి విద్యార్థులపై సమస్యల నుండి అలాగే ప్రతి నియోజకవర్గంలో సత్సంబంధాలు యువతను ఆకట్టుకునే మనస్తత్వం కలిగిన బొచ్చు రాజు సేర్వో జిల్లా కేంద్ర బిందువుగానే ఆయన కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రజా సమస్యలలో ఎంతో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. అందుకు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన పరకాల మున్సిపాలిటీ పట్టణంలో అంబేద్కర్ సెంటర్ రాజపేట కాలనీకి చెందిన బొచ్చు రాజు ను అత్యధిక మెజార్టీతో వరంగల్ లోక్ సభ ఎంపీ ఎలక్షన్లో ప్రజలు ఆశీర్వదించాలని ఆయన వేడుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పనిచేసిన వారినే

# పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించాలి

### ఏబిఎస్ఎఫ్,ఎల్ హెచ్ పిఎస్ విద్యార్థి సంఘాల డిమాండ్



**హన్మకొండ, నేటిధాత్రి:**
హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎల్ హెచ్ పి ఎస్, ఏ బి ఎస్ ఎఫ్ బీసీ విద్యార్థి సంఘం, ఆదివాసి గిరిజన విద్యార్థి సంఘాల అత్యవసరమైన సమావేశానికి పులి సందీప్ అధ్యక్ష వహించక ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు బానోత్ ప్రవీణ్ నాయక్ ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మాట్లాడుతూ.... వరంగల్ ఉమ్మడి జిల్లాలోని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో టీడీపీ పార్టీ నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్,బి ఆర్ఎస్ పార్టీ నుండి ఎంపీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ గా వ్యవహరిస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ భారీ నీటి శాఖ మంత్రి నుండి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి హోదాలో కొనసాగితు నిన్న కూతురు డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్ టికెట్ కోసం టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి చేరడాన్ని ఎల్ హెచ్ పి ఎస్, ఏ బి ఎస్ ఎఫ్, బీసీ విద్యార్థి సంఘం, గిరిజన ఆదివాసి విద్యార్థి సంఘాల తరపున మేము వ్యతిరేకిస్తున్నాం... కాంగ్రెస్ పార్టీ గత పది సంవత్సరాల నుండి అధికారంలో లేనప్పటికీ పార్టీ అభివృద్ధి కోసం జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆదేశాలు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశాలు మేరకు పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లాలోని, పనిచేసే వారికి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా పార్టీ ప్రకటిస్తే వారి గెలుపు కోసం విద్యార్థి సంఘాలు, మరియు పార్లమెంట్ పరిధిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గెలుపు కోసం అహర్నిశలుగా కృషి చేస్తారని అన్నారు. ఇట్టి విషయంపై జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి పార్టీ కోసం పనిచేసే ఉమ్మడి వరంగల్ జిల్లా వారికి కేటాయించాల్సిందిగా ఐక్య విద్యార్థి సంఘాల తరపున కోరుతున్నాం.. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ ప్రమోద్ ఉప్పలపాటి నారాయణరావు రాజు శ్రీనివాస్ రాజేష్ ఖన్నా ప్రసాద వినయ్ కుమార్ ప్రశాంత్ భూషణ్ పటేల్ శ్రీకాంత్ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 2న వర్ధన్నపేట నియోజకవర్గ

# ఎమ్మార్పీస్, ఎమ్మెస్పీ అనుబంధ సంఘాల సన్నాహక సదస్సు



**వర్ధన్నపేట, నేటిధాత్రి:**
వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో MRPS,MSP అనుబంధ సంఘాల అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా MRPS,MSP వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జి,మహబూబాబాద్ జిల్లా ఇంఛార్జి బిర్రు మహేందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ మాదిగ మరియు ఉపకులాల ప్రజలు విద్య,ఉద్యోగ,రాజకీయ,సంక్షేమ రంగాలలో అభివృద్ధి చెందాలంటే SC రిజర్వేషన్ల వర్గీకరణ జరగాలని గత 30 సంవత్సరాలుగా మంద కృష్ణ మాదిగ పోరాటం చేయడం జరుగుతుంది మాదిగ దండోరా ఉద్యమం కేవలం మాదిగ ఉపకులాల ప్రజల కొరకై ఏర్పడిన సంఘం అయినప్పటికీ సబ్బండ వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు వృద్ధుల,వితంతువుల,వికలాంగుల పెన్షన్లు పెంపు,ఆరోగ్య శ్రీ, SC, ST అట్రాసిటీ చట్టాన్ని కాపాడుకొనుట మరియు అనేక సంక్షేమ పథకాలు MRPS సాధించి పెట్టిన చరిత్ర. ఈ నెల 02 న వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో జరుగు MRPS,MSP అనుబంధ సంఘాల సన్నాహక సదస్సుకు మంద కృష్ణ మాదిగ హాజరవుతున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కట్ల రాజశేఖర్ మాదిగ MRPS వరంగల్ జిల్లా అధ్యక్షులు, బొక్కల నారాయణ మాదిగ MSP హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాసాని గోపాల్ మాదిగ MSP జిల్లా అది ప్రతినిధి, జిల్లా ధర్మన్న మాదిగ MSP జిల్లా ఉపాధ్యక్షులు, గోలి సుధాకర్ మాదిగ MRPS సీనియర్ నాయకులు,రాజారపు బిక్షపతి MSP హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు, దండోరా నాయకులు శ్రీనివాస్ ఏకలవ్య, బిర్రు శ్రీను, నందనం బాబు, సింగారపు చెన్నమల్లు పాల్గొన్నారు

# పరకాలలో ధర్నాకు దిగిన కాంగ్రెస్ శ్రేణులు

### దొమ్మటి సాంబయ్య కే వరంగల్ పార్లమెంట్ టికెట్ కేటాయించాలని రోడ్డు మీద బైటాయింపు



**పరకాల, నేటిధాత్రి :**
శనివారం రోజున పరకాల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ టికెట్ దొమ్మటి సాంబయ్య కి కేటాయించాలని భారీ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ ఎస్సీ విభాగం పరకాల పట్టణ అధ్యక్షుడు బొమ్మ కంటి చంద్రమౌళి మాట్లాడుతూ వరంగల్ పార్లమెంటు పరిధిలో అత్యధిక జనాభా 83 లక్షల జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారని తెలంగాణ రాష్ట్రంలో మాల సామాజిక వర్గానికి రెండు సీట్లు కేటాయించారని కాబట్టి దళిత సామాజిక వర్గమైన చిన్న జాతి వారు కాకుండా ఎక్కువ జనాభా కలిగిన మాదిగ జాతి వారికి వరంగల్ పార్లమెంట్ కేటాయించి కాంగ్రెస్ అధిష్టానం పునరాలోచించి కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తూ, ఎన్నో కార్యక్రమాల్లో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేసినటువంటి దొమ్మటి సాంబయ్య లాంటి వారికి కాకుండా ఇతరులకు ఇస్తే ఊరుకునేది లేదని ఓట్లు చీలిపోయే పరిస్థితి ఉందని,ప్రజా బలం ఒక దొమ్మటీ సాంబయ్యకే ఉందని కాంగ్రెస్ పార్టీలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్నటువంటి నాయకుడు సాంబయ్య అని తెలంగాణ రాష్ట్ర ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధిష్టానం పై ఒత్తిడి చేసి వరంగల్ పార్లమెంటు అభ్యర్థి కోసం ముఖ్యమంత్రి కృషి చేయాలని అంతేగాక దొమ్మటి సాంబయ్య పార్టీ కోసం ఎంతో పని చేశారని అలాంటివారిని బరిలో దింపితే అత్యధిక మెజార్టీతో గెలుపొందుతారని వెంటనే కాంగ్రెస్ అధిష్టానం టికెట్ దొమ్మటి సాంబయ్య కె కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సామాజిక వర్గానికి చెందిన నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద రాంచందర్,కౌన్సిలర్ పసుల రమేష్,మాజీ సర్పంచ్ ఇనగాల రమేష్,మాజీ ఎంపీపీ ఒంటెరు రామ్మూర్తి, పరకాల మండల,కాంగ్రెస్ నాయకులు గూడెల్లి సదన్ కుమార్,ఏకు రవికుమార్, బొచ్చు రవి,బొచ్చు మోహన్, కొక్కిరాల తిరుపతిరావు, బొచ్చు భాస్కర్, బొచ్చు అనంత్ ,పల్లెబోయిన శ్రీనివాస్,ఉడుత సంపత్, గోవింద ఉపేందర్,కోడెపాక రాజయ్య,మడికొండ సంపత్, పూరెల్ల సూర్యం,అల్లం రఘు నారాయణ,గోవిందా రవీందర్, చెరుపల్లి మొగిలి,దొమ్మటి మల్లయ్య,బొచ్చు జితేందర్,దొమ్మటి మధు,ఒంటేరు వరుణ్,అల్లం శ్రీ రామ్ దొమ్మటి కృష్ణ కాంత్,గోవిందా ప్రకాష్,గొట్టె రమేష్,ఒంటేరు సదానందం,ఒంటెరు సుధాకర్, ఒంటేరు రవికుమార్,మడికొండ చంగల్,కొయ్యడ రాజేష్ బొచ్చు కుమార్,పసుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గణపురం మండల కేంద్రంలో చేతిపంపు మరమ్మత్తులు

**ఎంపీడీవో ఎల్ భాస్కర్**



**గణపురం, నేటిధాత్రి :**
గణపురం మండలం కేంద్రంలో నాగవీధి కమాన్ వద్ద, రెడ్డి గుడి వద్ద గల చేతిపంపు పని చేయకపోవడంతో రానున్న ఎండాకాలం ప్రజలకు ఎలాంటి నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని గణపురం ఎంపీడీవో ఆదేశాల మేరకు చేతి పంపును గణపురం కార్యదర్శి విజేందర్ ఆధ్వర్యంలో చేతిపంపు రిపేర్ చేయడం జరిగింది మెకానిక్ గడ్డం బిక్షపతి చేతిపంపులు మరమ్మత్తు చేయడం జరిగింది.

## చలివేంద్రం ప్రారంభం

**మాజీ సర్పంచ్ కందగట్ల రవి**



**శాయంపేట, నేటిధాత్రి:**
హనుమకొండ జిల్లా శాయంపేట గ్రామానికి చెందిన ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్ తన తల్లిదండ్రులు బాసాని కైలాసం, కనకమహాలక్ష్మి, భార్య బాసాని రమాదేవి స్మారకార్థం చలివేంద్రాన్ని అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేశారు. మాజీ సర్పంచ్ కందగట్ల రవి పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండు వేసవిలో ప్రజలు త్రాగునీటికి ఇబ్బందులు పడకుండా ఎంపిటిసి చంద్రప్రకాష్ వారి కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమనీ అన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక సేవకు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామల రవీందర్, బాసాని లక్ష్మీనారాయణ, సదాశివుడు, వెంకటపతి, రాజు,హో మారపల్లి రవీందర్, ధైనంపల్లి బాబు పాల్గొన్నారు.

# మహిళ హత్య కేసులో ఇద్దరు అరెస్టు

- కొద్ది రోజుల వ్యవధిలోనే హత్యను ఛేదించిన పోలీసులు.
- అరెస్టు చేసి వివరాలు వెల్లడించిన డిసిపి రవీందర్.



**నర్సంపేట, నేటిధాత్రి :**
పట్టపగలు మహిళను హత్య చేసి బంగారం ఎత్తుకెళ్లిన ఇద్దరూ నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపిస్తున్నట్లు వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ తెలిపారు. ఈ నెల 23 న వివాహితను తన ఇంట్లోనే హత్య చేసి బంగారం దోచుకెళ్లగా ఆ హత్య సంచలనం సృష్టించింది. కాగా మృతురాలి కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు దుగ్గొండి ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. కాగా ఈ హత్యకు ఛాలెంజ్ గా తీసుకున్న పోలీసులు వారం రోజుల వ్యవధిలోనే హత్యను ఛేదించారు. ఈ నేపథ్యంలో శనివారం నర్సంపేట పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహిళకు సంబంధించిన హత్య కేసు వివరాలను డిసిపి వెల్లడించారు. దుగ్గొండి మండలం మైసంపల్లి గ్రామానికి చెందిన వెంగళ సుప్రియ( 27) రాజ్ కిరణ్ ఇద్దరు పిల్లలతో కలిసి



మైసంపల్లి గ్రామంలో నివసిస్తూ ఉండేది. తన భర్త రాజ్ కిరణ్ హనుమకొండలో బజాజ్ ఎలక్ట్రానిక్ లో ప్రైవేట్ జాబ్ చేస్తూ ఉండేవాడు. ఆమెకు పరిచయస్తుడు నిందితుడు ములుగు జిల్లా కేంద్రంలోని బలిజవాడకు చెందిన తాటిపల్లి శశికాంత్ ప్రస్తుతం హైదరాబాదులో స్విగ్గిలో జాబ్ చేస్తూ అదే జిల్లా జగ్గన్నపేట మండలం సారంగపల్లి గ్రామానికి చెందిన అజ్మీరా శిరీషతో కలిసి సహజీవనం చేస్తూ హైదరాబాద్ లో నివసిస్తున్నాడు. కాగా ఒక నెల రోజుల క్రితం తన అనారోగ్య కారణాలతో సుప్రియ శశికాంత్ కు ఫోన్ చేసి హాస్పిటల్స్ గురించి తెలుసుకుంది, ఈ ఫోన్ కాల్ విషయంలో సహజీవనం చేస్తున్న శిరీష్ శశికాంత్ లకు గొడవ అవుతుంది. ఈ నేపథ్యంలో సహజీవనం చేస్తున్న ఇద్దరు కలిసి బైక్ పై మైసంపల్లి గ్రామానికి వచ్చి సుప్రియ కు వార్నింగ్ ఇచ్చి మళ్లీ తిరిగి ఇద్దరు బైక్ పైన హైదరాబాద్ కి వెళ్లారు. ఆ సమయంలో ఇంట్లో సుప్రియ ఒక్కతే ఉన్నది. సుప్రియ ఒంటిపై ఉన్న బంగారాన్ని చూసి దురాలోచనతో సుప్రియను చంపి బంగారం ఎలాగైనా దొంగతనం చేయాలని సహజీవనం చేస్తున్న ఆ ఇద్దరు నిందితులు పథకం వేశారు. మరొక ఈ నెల 23 న సుప్రియ ఇంట్లో అమే మినహాయించి ఎవరు లేని మధ్యాహ్నం సమయంలో హైదరాబాద్ నుండి బైక్ పై వచ్చిన ఆ ఇద్దరు కలిసి మైసంపల్లి గ్రామానికి సుప్రియ ఇంటికి వచ్చి ఆమెను విచక్షణ రహితంగా కొట్టి గొంతు పిసికి హత్య చేశారు. అనంతరం తన ఒంటిపై ఉన్న బంగారం తీసుకొని పారిపోయారు. తర్వాత హైదరాబాదులోని ఏఎస్ రావు నగర్ బీమా గోల్డ్ కంపెనీలో పుస్తెల తాడు, రింగును కరిగించి నిందితులు శిరీష శశికాంత్ రెండు గోల్డ్ చైన్లు చేయించుకున్నారు. దొంగలించిన జత కమ్మలను కరిగించి శిరీష కొత్త కమ్మలను చేయించుకున్నది. మిగిలిన దొంగలించిన వస్తువులను అమ్ముకోవడానికి శనివారం.

ఖానాపూర్ మండలంలో తెలిసిన వారి దగ్గరికి వస్తుండగా పోలీసులు వాహనాల తనిఖీలు చేస్తుండగా వారిని చూసి పారిపోయే ప్రయత్నం చేస్తుండగా పట్టుకునే విచారించగా హత్యకు సంబంధించిన నేరాన్ని ఒప్పుకున్నారు. నిందితులను ఈరోజు అదుపులోకి తీసుకుని రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరుస్తున్నట్లు డిసిపి రవీందర్ వెల్లడించారు. వారి వద్ద నుండి పుస్తెలతడు స్థానంలో (రెండు బంగారు గొలుసులు),ఒక జత చెవిపోగులు, ఒక ఉంగరం,రెండు బంగారు పుస్తెలు, నాలుగు బంగారు పూసలు,ఒక గొట్టం,ఒక జత వెండి పట్టీలు,హోండా షైన్ బైక్,మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏసిపి కిరణ్ కుమార్, దుగ్గొండి సీఐ రాజగోపాల్ గౌడ్,దుగ్గొండి ఎస్సై పరమేష్,ఖానాపూర్ ఎస్సై రఘుపతి పాల్గొన్నారు.

## మతోన్మాద బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలి


**సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం**

**నల్లగొండ జిల్లా, నేటిధాత్రి :**
మతోన్మాద రాజకీయాలను పెంచి పోషిస్తున్న బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శనివారం మర్రిగూడమండల పరిధి లోని. శివన్నగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో మూడోసారి బిజెపి అధికారంలోకి వచ్చేందుకు చేసే ప్రయత్నాలను కార్మికులు కర్షకులు ఒకటై బిజెపికి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. బిజెపి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అధికారంలోకొస్తే హక్కుల సాధన కోసం కొట్లాడి సాధించుకున్న హక్కులను కాల రాసేందుకు కుట్ర పన్నుతున్నా బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో తరిమి కొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని మండిపడ్డారు. బిజెపికి దేశంలో ఒకే జెండా ఒకే మతం



ఉండాలనే దురుద్దేశంతో ఉన్నాదని పేర్కొన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి కి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారనిఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మర్రిగూడ మండల కార్యదర్శిఏర్పుల యాదయ్య,చండూరు మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్, మైల సత్తయ్య, హనుమంతు తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి



**కమలాపూర్ (హన్మకొండ), నేటిధాత్రి:**
మండలములోని దేశరాజ్ పల్లి గ్రామానికి చెందిన కొనిశెట్టి సురేష్ వాణి దంపతుల కుమారుడు వినయ్ హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామానికి చెందిన దొడ్డ రవీందర్ రాజేశ్వరి ల పుత్రిక రమ్య వివాహం శనివారం హుజురాబాద్ లోని ఒక ఫంక్షన్ హాల్లో జరిగింది. వీరి వివాహ వేడుకల్లో మాజీ మంత్రి ఇనుగాల పెద్ది రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన తో పాటు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తక్కళ్లపల్లీ సత్యనారాయణరావు,మిట్టపల్లి రాజేశం,నూక సాంబమూర్తి,అల్లాడి చంద్ర మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## నేరస్థులకు శిక్ష పడే విధంగా చేసి కన్విక్షన్ రేట్ పెంచాలి

**పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్**

**జైపూర్, నేటిధాత్రి:**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోనీ డీసీపీలు, ఏసీపీలు, సీఐ, పోలీస్ స్టేషన్ ఎస్. హెచ్. ఓ అధికారులతో కమీషనరెట్‌లో యుఐ కేసులు, గ్రేవ్ యు ఐ లాంగ్ పెండింగ్‌లో కేసుల పరిష్కారం, ఎస్సీ/ఎస్టి యుఐ కేసులు, విమెన్ ఎగైనెస్ట్ కేసులు, ఫోక్సో కేసుల పరిష్కారం, ఎన్డిపిఎస్ యాక్ట్ కేసుల, ఎన్ హెచ్ఆర్ సి, ఎస్ హెచ్ఆర్ సి మరియు మహిళా కమిషన్‌కు సంబంధించిన అప్పీల్ పిటిషన్ పెండింగ్ పై సమీక్షా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ 60 రోజులలో పూర్తిచేసి కోర్ట్ లో చార్జిషీట్ వేయాలని సూచించారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ ఆధారాలతో దర్యాప్తు చేయాలి తద్వారా చట్టపరిధిలో నిందితులకి కఠినమైన శిక్షలు పడేలా చూడాలని అన్నారు. బాధితుల నుండి పిర్యాదులకు వెంటనే స్పందించాలని. ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలని. ఓల్డ్ పెండింగ్ ఉన్న కేసులలో ఇన్వెస్టిగేషన్ త్వరగా పూర్తిచేసి త్వరగా డిస్పోజల్ చేయాలని లాంగ్ పెండింగ్ ఉన్న కేసులను రివ్యూ నిర్వహించి సంబంధిత అధికారులకు తగు సూచనలు సలహాలు చేశారు. ప్రతి సిడిపై లో ప్లాన్ అఫ్ యాక్షన్ ఉండాలని, పెండింగ్ ఉన్న నాన్ బేలబుల్ వారెంట్స్ వెంటనే ఎగ్జిక్యూట్ చేయాలని



అదేవిధంగా రాబోయే ఎన్నికల సందర్భంగా పోలీసులు అందరూ ఎన్నికల సంఘం నియంత్రణలో, పర్యవేక్షణ మరియు క్రమశిక్షణకు లోబడి పని చేయాలని సూచించారు. ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలు నిర్వహించడానికి అధికారులందరూ సమిష్టిగా విధులు నిర్వహించాలని,ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల సంఘం సూచనల ప్రకారం బాధ్యతగా విధులు నిర్వర్తించాలని తెలియజేసారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్యాత్మక వ్యక్తుల,రౌడీషీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజలంతా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా వారిలో భరోసా కల్పించే విధంగా పనిచేయాలని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అక్రమ మధ్యం, నగదు రవాణాను నిరోధించడంలో భాగంగా చెక్ పోస్ట్ లలో విధులు నిర్వర్తించే సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. అలాగే సరి హద్దు రాష్ట్రాల పోలీస్ అధికారులతో కాంటాక్ట్ లో ఉంటూ అక్రమ రవాణాను సంబందించిన సమాచారం షేర్ చేసుకోవాలని, సరైన ఆధారాలు లేకుండా ఎవరైనా పరిమితికి మించి నగదును రవాణా చేస్తూ పట్టుబడితే ఎన్నికల నియమావళి ప్రకారం కేసుల నమోదు చేసి సీజ్ చేసిన నగదును డిస్ట్రిక్ట్ రిడ్రీసల్ కమిటీకి అప్పగించాలని, ఎన్నికల సందర్భంగా మధ్యం , నగదు అక్రమ రవాణ జరగకుండా ప్రత్యేక గస్తీ నిర్వహించి నిఘా ఉంచాలని, ఎన్నికల సందర్భంగా ఎన్ఫోర్స్మెంట్ వర్క్ బాగా చేయాలని సూచించారు. ఈ సమావేశం లో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్, మంచిర్యాల డీసీపీ అశోక్ కుమార్ ఐపిఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, సిసిఎస్ ఏసీపీ వెంకటేశ్వర్లు,ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, ఏ ఆర్ ఏసీపీ సురేంద్ర, కమీషనరేట్ పరిధిలోని సీఐ,ఆర్ఐ ఎస్ఐ లు పాల్గొన్నారు.

## సెక్రెటరీ మేడం.. ఒకసారి రుక్మాపూర్ సైనిక్ స్కూల్ పై కనికరం చూపండి

- గాడి తప్పిన రుక్మాపూర్ సైనిక్ స్కూల్
- పట్టించుకోని ప్రిన్సిపాల్ డైరెక్టర్
- దళిత విద్యార్థులకు అందని ఆర్మీ నేవీ పైలెట్ శిక్షణ
- చోద్యంగా చూస్తున్న సైనిక్ స్కూల్ కోఆర్డినేటర్
- పలుమార్లు కోఆర్డినేటర్ ద్వారా సెక్రటరీ కి చెప్పినా కూడా ఫలితం శూన్యం
- ట్విట్టర్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి, బీసీ సంక్షేమశాఖ మంత్రి కి సమాచారం
- తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు : బట్టు సాంబయ్య

**కరీంనగర్, నేటిధాత్రి:**
కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి నియోజకవర్గంలోని దళిత విద్యార్థుల విద్య అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సైనిక్ స్కూల్ ఏర్పాటుచేసిన కొద్ది వ్యవధిలోనే రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థులు నేవి పైలెట్ రంగాలలో రాణించిన విషయం మనందరికీ తెలిసిన విషయమే అలాంటి స్కూల్లో నేడు విద్యార్థులు క్రమశిక్షణ లోపించి గోడలపై ఇష్టానుసారంగా పేర్లు రాస్తూ తిరుగుతున్న సంఘటన గత 15 రోజుల క్రితం జరిగింది ఇట్టి విషయంపై సంబంధిత ప్రిన్సిపాల్ డైరెక్టర్ వైఫల్యం అనడానికి నిదర్శనం....ఆర్మీ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులు మధ్య క్రమశిక్షణ కొరవడి అనేక గొడవలు సందర్భం అనేకం విద్యార్థులు దేవాలయం లాంటి స్కూళ్లలో మద్యం సేవించిన సంఘటన సైనిక్ స్కూల్లో చోటుచేసుకుంది. ఇంకా చెప్పుకుంటూ పోతే అనేక రకమైన సమస్యలు చోటు చేసుకున్నాయి సమస్యలు వారి యొక్క తల్లిదండ్రులకు చెప్పితే చెప్పిన విద్యార్థులను శిక్షించిన సంఘటనలు కూడా అనేకం సైనిక్ స్కూల్లో విద్యార్థులకు ఆర్మీ శిక్షణ విషయంలో అక్కడ పనిచేస్తున్న డైరెక్టర్ మరియు ఆర్మీ ఇన్స్పెక్టర్లు విద్యార్థుల తో పాటు శిక్షణ పాల్గొనాలి కానీ రుక్మాపూర్ సైనిక్ స్కూల్లో అది జరగడం లేదు అంటే పై అధికారుల దృష్టిలో దళిత విద్యార్థులకు ఆర్మీ నేవీ పైలెట్ రంగాలలో రాణించడం ఇష్టం లేదా ఇది కాదా దళిత విద్యార్థుల పట్ల డైరెక్టర్ ప్రిన్సిపాల్ ఆర్మీ ఇన్స్ట్రక్టర్ల తీరు ఇలాంటి సమస్యలపై తెలంగాణ రాష్ట్ర గురుకుల కార్యదర్శి గారు స్పందించి సైనిక్ స్కూల్లో నెలకొన్న సమస్యలతో పాటు విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వ్యవరించిన అధికారులపై చర్యలు తీసుకోవాల్సిందిగా (తెలంగాణ దళిత విద్య వంతుల వేదిక రాష్ట్ర కమిటీ పక్షాన ) ఆధ్వర్యంలో కోరుకుంటున్నాం....
23:03: 2024 రోజున స్కూల్లో చదువుతున్న విద్యార్థులు వారి సమస్యలు వారి యొక్క తల్లిదండ్రులకు, పేరెంట్స్ కమిటీ పై విధంగా వివరించారు. ఆర్మీ ఇన్స్పెక్టర్లు విద్యార్థులకు శిక్షణ ఇవ్వకుండా ఇష్టం సారంగా తిడుతున్న సంఘటన, చాలామంది విద్యార్థులు స్కూల్ నచ్చక టీసీ తీసుకొని వెళ్లిన విద్యార్థులు అనేకం సైనిక్ స్కూల్ లో విద్యార్థుల తీరు ఈ విధంగా ఉంటే జనరల్ స్కూల్లో పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవాల్సిందిగా అధికారలును వేదుకుంటున్నాం, గతంలో రుక్మాపూర్ సైనిక్ స్కూల్లో అడ్మిషన్ పొందుతే మా యొక్క విద్యార్థుల భవిష్యత్తు




బాగుంటుందన్న తల్లిదండ్రుల కల అందరి ద్రాక్ష పండులాగా ఉంది కావున అధికారులు విద్యార్థిని పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న డైరెక్టర్ ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాల్సిందిగా తెలియజేస్తున్నామన్నారు.

## బరాత్‌లో డాన్స్ చేయొద్దన్న భార్య..ఆత్మహత్య చేసుకున్న భర్త

**కామారెడ్డి జిల్లా, నేటిధాత్రి:**
బరాత్‌లో డాన్స్ చేయొద్దని భార్య చెప్పాడంతో ఆవేశంతో ఆత్మహత్య చేసుకున్నాడు ఓ భర్త ఈ సంఘటన కామారెడ్డిలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కామారెడ్డి నిజాంసాగర్ మండలంలో చిన్నఆరెపల్లికి చెందిన చెన్నబోయిన అనిల్ బంధువుల పెళ్లికి హాజర య్యాడు. పెళ్లి అనంతరం బరాత్ కార్యక్రమం ఉండగా డాన్స్ చేయొద్దని భార్య.. అనిల్‌కు చెప్పింది. దీంతో క్షణికావే శంలో ఇంట్లో నుంచి వెళ్లిన అనిల్ చెట్టుకు ఉరేసుకు న్నాడు.



పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే.. నిజాం సాగర్ మండలంలో చిన్న ఆరెపల్లికి చెందిన చెన్న బోయిన అనిల్ కు కాస్త మతి స్థిమితం లేదని స్థానికులు చెబుతున్నారు...

## వేసవిలో ఉద్యాన పంటలలో తగు జాగ్రత్తలు పాటించాలి


**ఉద్యానవన శాఖ జిల్లా అధికారి సంజీవరావు**

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
ఉద్యానవన శాఖ జిల్లా అధికారి సంజీవరావు ఆకుకూరలు కూరగాయల తోటలను పరిశీలించారు అనంతరం మాట్లాడుతూ ఎండాకాలంలో అధిక వేడి వల్ల అన్ని పంటలతో పాటు ఉద్యాన పంటలైన పండ్ల తోటలు కూరగాయలు పూల తోటలలో ఆకులు మాడిపోవడం కాయలు పూలు రాలటం పెరుగుదల తగ్గి దిగుబడిలో చాలా తగ్గే అవకాశం ఉంది కావున ఉద్యాన పంటలలో తగు యజమాన్య పద్ధతులు పాటించాలి. నేల స్వభావం పంటల కాలాన్ని బట్టి నీటి తడులు ఇవ్వాలి నీటి వసతి తక్కువ గల ప్రాంతాలలో పంటల కీలక దశలను బట్టి నీరు పెట్టాలి కాపు రాసి పండ్ల తోటలకు ఒక్క చెట్టుకు ఒక రోజుకు సుమారుగా 150–250 నీరు అవసరం తేమ ఎక్కువగా కాలంగా ఉండే విధంగా మిల్చింగ్ చేసి డ్రిప్ ద్వారా నీరు అందించాలి మామిడి తోటలో నెలకు 3.4 సార్లు మల్టిక్ 13–0–45 10 గ్రాముల లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి. కొత్తగా నాటిన తోటలకు తోటల చుట్టూ వెదురు శ్రీ గంధం లేదా సరుగుడు మొక్కలు నాటి వేడి గాలుల నుండి తోటలను కాపాడుకోవాలి. కూరగాయల సాగులో కూడా తగు జాగ్రత్తలు పాటించాలి ముఖ్యంగా అధిక ఉష్ణోగ్రతలు తట్టుకునే రకాలు సాగు చేయాలి బిందు సేద్యం లేదా కాలువల ద్వారా దగ్గరగా నీరు అందించాలి రోజు అరగంట ఉదయం సాయంత్రం రెండుసార్లు నీరు ఇవ్వాలి మిట్ట మధ్యాహ్నం నీటి తడులు ఇవ్వరాదు. వడగల్పుల నుండి కూరగాయల పంటలను కాపాడుకోవడానికి బార్డర్ పంటలను 2.3 వరుసలుగా వేసుకోవాలి టమోటా ఆకుకూరల పై మిర్చి పంటలు పై 50% షీడ్ నెట్ వాడాలి.



రాష్ట్రవ్యాప్తంగా 1.99.000 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు అవుతుంది జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు 3272 ఎకరాలలో సాగు అవుతుంది ఆయిల్ ఫామ్ ఎక్కువగా దిగుబడి ఇచ్చుటకు సమృద్ధిగా నీరు అవసరం వేసవిలోని పుష్కలంగా నీరు అందించే బోరుబావుల కింద సాగు చేయడం మేలు నీటి కొరత వల్ల ఆకుల ఉత్పత్తి తగ్గిపోయి పెరుగుదల సన్నగిల్లి తదుపరి కాలంలో ఎక్కువ మగ గేలలు వచ్చి దిగుబడి తగ్గిపోవును రైతులు వేసవికాలంలో తగు జాగ్రత్తలు పాటించి తమ పంటలను కాపాడుకోవాలని ఉద్యానవన శాఖ జిల్లా అధికారి సంజీవరావు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కొండేటి శ్రీధర్



**నేటిధాత్రి, డెస్క్ :**
బీజేపీ గోల్కొండ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ దన్నారం నరహరి సంధ్యారాణి దంపతుల కుమారుడు చి॥ వి వంశీ – శాన్విక వివాహ విందులో పాల్గొని దంపతులను ఆశీర్వదించిన వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు, బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, బీజేపీ హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి శ్రీమతి మాధవిలత, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమారి బంగారు శృతి, రాష్ట్ర ఎస్సీ మోర్చ ఉపాధ్యక్షులు అంబేద్కర్, రాష్ట్ర ఎస్సీ మోర్చ అధికార ప్రతినిధి ప్రకాశ్ రావు ఏదుల్ల, ఎం ఆర్ పి ఎస్ నాయకులు శ్రీ పూజలోల్ల రవి మరియు ఇతర బీజేపీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరాలి

## డివిజన్ బీఆర్ఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు గణేష్ డిమాండ్

**కూకట్పల్లి, నేటిధాత్రి:**
శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కార్పొరేటర్ వెంక టేష్ గౌడ్ ఫార్టీ నుండి రేడు సార్లు గెలిసి కోట్లు సంపాదించుకొని ప్రభుత్వం కోల్పో యి మూడు నెలల వ్యవధిలోనే ఫార్టీ మార్పు స్వలాభం కోసం తప్పా మిగ తాది ఏమి లే దు.తనే స్వయంగా పలు మార్లు తొంభై శాతం పనులు డివి జన్ లో పూర్తి అయినవి అని మీడియా సమక్షం లో చెప్పిండు.మరి ఇంకా దేని కోసం పార్టీ మారినట్టు,అసలు ఉద్య మకాలం నుండి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఫార్టీ ఉనికి ని కాపాడుటకు ఆర్థికంగా రాజకీయ పరం గా అప్పటి నుడి ఇప్పటివరకు నష్టపో యింది మేము,అ యన వెళితే వేళ్ళని మేము మాత్రం మా ఎం ఎల్ ఏ గాంధీ వెంటే ఉ ంటాం ,మొన్న టికి మొన్న కార్యకర్తల అభిష్టం మేరకు బి ఆర్ ఎస్ పార్టీ మారె ప్రసక్తే లేదు అన్న ఈ నక్క జిత్తుల మనిషి తల్లి ఫాలు తాగి రొమ్ము గుద్దిన వైనం ఈయన రాజకీయ చేరిత్రలో ఒక చీకటి రోజు,అసలు ఈయన ఆ ధ్వర్యంలో ఒక్క నాయకుడు,కా ర్యకర్త బాగుపడ్డది లే దు.సొంత లాభం తప్పా వేరే ఆలోచన లేదు తనకి, రాజకీయ గురువు ఎం ఎల్ ఏ కృష్ణరావు స్థానిక ఎం ఎల్ ఏ గాంధీ ఎం ఎల్ సి నవీన్ రావుని కాదని ఎందుకు వెళ్లినట్టు నిజంగా చెప్పాలంటే మొదటి సారి కార్పొరే టర్ ఎలక్షన్ లొ కోమరగని వెంకటేష్ గౌడ్ కు టికెట్ వస్తే మాకుఅన్యా యం జరిగింది అని కోపంతో పక్కోడి కంచంలో అన్నం లాగి మనోడు కదా అని ఇతనికి పెడితే వంకర బుద్ధితో వండిన కుండకే ఎసరు పెట్టిండు,అసలు కార్యక ర్తలకోసం ఫార్టీ మారడం ఏంటి వెంకటేష్ గౌడ్ మాటల వల్ల నోచుకోని పార్టీ మారిన వాళ్ళు చాలామంది ఉన్నా రు,ఎప్పు డైతే కార్యకర్తలను ఎలక్ష న్లో అడ్డమీ ద కూలీల కన్న హీనంగా చూసి నడో అప్పుడే మా దృష్టిలో ఆయన స్తానా న్ని కోల్పోయాడు, అసలు కార్యకర్త లు అని ప్రేమ వలక బోసేటోడు మరి వారు ఉంటున్న స్థలంలో అభివృద్ధి పనులకు వెళ్ళినప్పుడు అక్కడ ఉన్న సీనియర్ నాయకులు కనీసం కాల్ చేసి కలుపుకుపోయే ఆలోచన లేదు కానీ కార్యకర్తల బాగుకోసం ఫార్టీ మారు తున్న అనడం మాత్రం విడ్డురం.కార్యక ర్తలను మహిళలను గౌరవించేది లేదు కనీసం ఒక్క కార్య కర్తకు ఇబంది ఉంటే సంబ్బందిత పీఎస్ కు వచ్చి వారికి న్యాయం చేసిన దాకులాలు లేవు కార్యకర్తల మధ్య విబేధాలు ఉంటే ఇరుపక్షాల వాళ్లను కూర్చోబెట్టి ఒక కుటుంబ పెద్దగా మాట్లాడి ఆ సమస్యని పరి ష్కరం చేయక పొగ పైపెచ్చు కార్యక ర్తలపై కేసు పెట్టించిన చేరిత్ర ఉన్నది,అం దుకే కదా మన ఫార్టీ వాళ్ళు పార్టీని వీడి ఈ మధ్య కాలంలో చాలామంది వేరే పార్టీలో చేరింది ఇది నిజం కాదా,తాను చేసిన అభివృద్ధి అంటుండు కానీ,బి ఆర్ ఎస్ పార్టీ అధిష్టానం స్థానిక ఎం ఎల్ ఏ గాంధీ అన్ని విధాల సహకరించి అభివృ ద్ధికి



తగిన ఆర్థిక సహాయాన్ని ఈ డివిజన్ కు ఇచ్చి నారు కాబట్టే అభివృద్ధి సాధ్యం ఐనది ఇదంతా తన ఖాతాలో వేసుకుంటే నమ్మే వాళ్ళు ఎవరు లేరు,అసలు కార్పొరే టర్ గా గెలవక ముందు తన పరిస్థితి గెలిచిన తరువాత పరిస్థితిఎంటనేది సీనియర్ నాయకులకి అందరికి తె లుసు, బి ఆర్ ఎస్ కార్యక ర్తల కష్టంతో గెలిచిన నీవు వారికి క్షమా పణ చెప్పి కార్పొరేటర్ పదవికి రాజీనా మా చేసి నీకు నచ్చిన పార్టీలో చేరు అని డిమాండ్ చేసిన జిల్లా గణేష్ నేత.ఇప్ప టికైనా అధిష్టానం ఆలోచించి నిజమైన కార్యకర్తలకు అండగా ఉండి వారి ఎదు గుదలకు సహకరిస్తారని ఆశిస్తు న్నానని తెలిపారు.

# జబ్బార్ ఆరోగ్య పరిస్థితిని పరామర్శించిన ఎమ్మెల్యే

**వనపర్తి నేటిదాత్రి:**
ఊపిరితిత్తుల సమస్యతో హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి జబ్బార్ ను శనివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన జబ్బార్ ఆరోగ్య సమస్యకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు భయపడాల్సిన పనిలేదని తను అండగా ఉంటానని పేర్కొన్నారుమెరుగైన వైద్య అందించాలని వైద్యులకు ఎమ్మెల్యే సూచించారు



# ఎంపిపి కలిగేటి కవితపై నెగ్గిన అవిశ్వాసం

**రామడుగు, నేటిధాత్రి:**
కరీంనగర్ జిల్లా రామడుగు మండలం ఎంపిపి కలిగేటి కవితపై గతంలో ఆర్డీవో మహేశ్వర్ ను ఎంపిపి కలిగేటి కవితకు వ్యతిరేకంగా ఎంపిటిసిలు అవిశ్వాసం తీర్మానంను కోరారు. ఈసందర్భంగా రామడుగు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆర్డీవో మహేశ్వర్ ఆధ్వర్యంలో అవిశ్వాస పరీక్ష నిర్వహించారు. ఈఅవిశ్వాస పరీక్షకు మద్దతుగా పదమూడు ఎంపిటిసి సభ్యులకు పన్నెండు మంది ఎంపిటిసిలు ఎంపిపి కలిగేటి కవితకు వ్యతిరేకంగా చేతులెత్తడంతో ఆర్డీవో మహేశ్వర్



ఎంపిపి కలిగేటి కవిత లక్ష్మణ్ పై అవిశ్వాస పరీక్ష నెగ్గినట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ రాజేశ్వరి ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉచిత కరాటే శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**
జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం రోజు ఉచిత సమ్మర్ కోచింగ్ కరాటే క్యాంపును బాలానగర్ ఎస్సై తిరుపజీ, ఉచిత కరాటే క్యాంపు మాస్టర్ రవికుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానసికొల్లాసం, శారీరక దృఢత్వానికి ఆటలు ఎంతో దోహదపడ తాయన్నారు. ఈ క్యాంపులో శిక్షణతో పాటు






కరాటే, నేర్పించనున్నట్లు వెల్లడించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు, క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ రవికుమార్ మాట్లాడుతూ,వేసవి సెలవుల్లో నచ్చిన ఆటలో ఆరితేరేలా సమ్మర్ కోచింగ్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ తిరుపజీ విద్యార్థులకు మెమోలను, బెల్ట్ లను ప్రదానం చేయడం జరిగింది ఈకార్యక్రమంలో కరాటే మాస్టారు రవి కుమార్, అరేళ్ళ యాదయ్య, వేపురి నర్సిములు, నవీన్, మరియు బ్లాక్ బెల్ట్ మాస్టర్స్ వినా, భాను దీపు సద్విక్, సోడొకన్ కరాటే విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏఐలో టీసీఎస్ దూకుడు


## 3.5 లక్షల ఉద్యోగులకు శిక్షణ




**ముంబై, నేటిధాత్రి:**
కృత్రిమ మేధస్సు (ఏఐ) ప్రాధాన్యత అన్ని రంగాల్లోనూ అంతకంతకూ పెరుగుతున్న నేపథ్యంలో దేశీయ ఐటీ సంస్థలూ ఆ దిశగా అడుగులు వేస్తున్నాయి. ఈ క్రమంలోనే భారతీయ ఐటీ రంగ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్).. జనరేటివ్ ఏఐ స్కిల్స్‌లో 3.5 లక్షల మందికిపైగా ఉద్యోగులకు శిక్షణ ఇచ్చినట్టు శుక్రవారం తెలిపింది. ఈ ఏడాది జనవరిలో 1.5 లక్షల ఉద్యోగులకు శిక్షణ ఇచ్చినట్టు ప్రకటించిన టీసీఎస్.. తాజాగా ఆ సంఖ్య 3.5 లక్షలను దాటేసిందని స్పష్టం చేసింది. ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో ఏఐ పరిజ్ఞానం ఉన్న ఉద్యోగులను కలిగిన సంస్థల్లో ఒకటిగా టీసీఎస్ ఎదుగుతోందని ఈ సందర్భంగా విడుదల చేసిన ఓ ప్రకటనలో టీసీఎస్ పేర్కొన్నది. నిజానికి గత ఏడాదే ఏఐ కోసం ఓ బిజినెస్ యూనిట్‌ను ఏర్పాటు చేసి, ఆ ఘనతను సాధించిన తొలి టెక్నాలజీ కంపెనీగా టీసీఎస్ నిలిచింది. టీసీఎస్ ఫ్రెషర్ల నియామకాలను మొదలు పెట్టింది. మూడు విభాగాల్లో కొత్తవారిని ఉద్యోగాల్లోకి సంస్థ తీసుకుంటున్నది. నింజా, డిజిటల్, ప్రైమ్ కేటగిరీల్లో హైరింగ్‌కు టీసీఎస్ దిగుతున్నది. నిజానికి కరోనా, మార్కెట్‌లో డిమాండ్ లేని కారణంగా ఐటీ సంస్థలు నియామకాల ప్రక్రియను దాదాపుగా పక్కకు పెట్టేసిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో టీసీఎస్.. ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లకు కొత్త ఉత్సహాన్నిచ్చేలా చేస్తుండటం విశేషం. కాగా, ఏప్రిల్ 10 దరఖాస్తులకు ఆఖరు తేదీ. ఏప్రిల్ 26న పరీక్షలుంటాయి. ఈ ఏడాది బీటెక్, బీఈ, ఎంసీఏ, ఎంఎస్సీ, ఎంఎస్ బ్యాచ్ విద్యార్థుల నుంచి కంపెనీ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది. ఇదిలావుంటే నింజా కేటగిరీలో వివిధ హెూదాలకుగాను వార్షిక వేతన ప్యాకేజీ రూ.3.36 లక్షలు. అయితే డిజిటల్, ప్రైమ్ కేటగిరీల్లో జీతాలు రూ.7 లక్షలు, రూ.9-11.5 లక్షలుగా ఉండటం గమనార్హం. అయితే ఈ దఫా ఎన్ని ఖాళీలను టీసీఎస్ భర్తీ చేస్తుందన్నది మాత్రం తెలియరాలేదు.

# ముగిసిన పదవ తరగతి ప్రధాన పరీక్షలు

**భూపాలపల్లి, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 20 పదవ తరగతి పరీక్షా కేంద్రాలలో ప్రధాన పరీక్షలు ప్రశాంతంగా పకడ్బందీగా సిసిటివి నిఘా మధ్య నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రామ్ కుమార్ తెలియజేశారు. జిల్లావ్యాప్తంగా సాంఘిక శాస్త్రం పరీక్షకు 3,547మంది విద్యార్థులకు పరీక్షకు దరఖాస్తు చేసుకోగా 3536 మంది విద్యార్థులు హాజరైనట్లు 11 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆయన తెలియజేశారు. అన్ని పరీక్షా కేంద్రాలలో పోలీసు వారి సహకారంతో ప్రతి పరీక్షా కేంద్ర వద్ద 144 సెక్షన్ విధించి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు, జిల్లా కలెక్టర్ ఆదేశంతో పరీక్ష కేంద్రాలలో పరీక్షలలో విధులు నిర్వర్తించుచున్న వ్యక్తులు ఎవరు సెల్ఫోన్ వాడకుండా నిషేధించి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించినట్లు తెలిపారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని 4 సెంటర్లను ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్ రెడ్డి, గణపురం, భూపాలపల్లి మండలాల లో జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రామ్ కుమార్ 3 పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. 2 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 8 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసినట్లు వారు తెలిపారు. పరీక్షల అనంతరము విద్యార్థులు



సంతోషంతో కేరింతల నడుమ వారి వారి స్వగృహాలకు తల్లిదండ్రులతో వెళ్లడం చాలా సంతోషంగా అనిపించింది.

# నామకరణం, ధోతి మహెూత్సవ వేడుకల్లో మోటే ధర్మన్న



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:**
లడే కృష్ణవేణి-రాజేందర్ దంపతుల ఏకైక పుత్రుడు వేడుకలు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ సాయి గార్డెన్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మొగుళ్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మోటే ధర్మన్న చిన్నారునికి అక్షింతలు వేసి..ఆశీర్వదించారు. తన కుటుంబం ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, కలకాలం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, ఆ చిన్నారి ఉన్నత చదువులను అధిరోహించి పుట్టిన ఊరికి..కన్న తల్లిదండ్రులకు..దేశానికి పేరు ప్రఖ్యాతులుగాంచాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఏలేటి నరసింహారెడ్డి, పడిదల బాపూరావు, ముడుపు రవీందర్ మహేష్ మోటే శ్రీధర్ చెక్క శ్రీధర్, దేవునూరి కుమార స్వామి గుడిమల్ల రమేష్ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కలిపిన నీళ్ళు తాగి పశువులు మృత్యువాత

➢ఆదుకోవాలని బాధితుల ఆవేదన



**శాయంపేట నేటి ధాత్రి:** యూరియా కలిపిన నీళ్లు తాగి పశువులు మృత్యువాత పడిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బొంతల పోషాలు, జక్కుల సాంబాలు, బొంతల కుమారస్వామి అనే పశువుల కాపరులు తమ పశువులను మండల కేంద్రంలోని వ్యవసాయ భూములలో ప్రతిరోజు మెదక్ తీసుకెళ్తారు. ఈ క్రమంలో శనివారం ఓ రైతు వ్యవసాయ భావి వద్ద యూరియా కలిపిన నీటిని తాగి 15 మేకలు మృతి చెందాయి. దీంతో పశువుల కాపరులు కన్నీటి పర్యంతమయ్యారు. సుమారు రూ. 2.50 లక్షల నష్టం జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నారు. ఘటన స్థలాన్ని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మారపెల్లి బుజ్జన్న, గ్రామ శాఖ అద్యక్షుడు చింతల రవిపాల్ తదితరుల పరిశీలించారు.

# అవగాహన కార్యక్రమం నిర్వహణ




**రామడుగు, నేటిధాత్రి:**
కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలో దేశి(డిఎఈఎస్ఐ) రైతు శిక్షణ కేంద్రం కరీంనగర్ ఆద్వర్యంలో నలబై మంది డీలర్లకు రైతు ఎడవెల్లి కిషన్ రెడ్డి మల్బరీ తోటల పెంపకం, పట్టుపురుగుల పెంపక యూనిట్ లో మెళకువలు, రైతు బొమ్మరవేణి తిరుపతి మామిడితోటలో అంతర పంటలుగా సాగు చేస్తున్న కూరగాయల తోటలను సందర్శించి వాటిలో వచ్చే తెగుళ్ళు, యాజమాన్య పద్ధతులను వివరించారు. ఈకార్యక్రమంలో రైతు శిక్షణ కేంద్రం కరీంనగర్ వ్యవసాయ అధికారి మమత, వివిధ మండలాల డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అరేబియా సముద్రంలో ఇరాన్ చేపల బోటు హైజాక్

➢23 మంది పాకిస్థానీలను రక్షించిన ఇండియన్ నేవీ

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
అరేబియా సముద్రంలో హైజాక్ అయిన ఇరాన్ చేపల బోటును, అందులో ఉన్న సిబ్బందిని ఇండియన్ నేవీ రక్షించింది. సుమారు 12 గంటలపాటు సాగిన ఈ ఆపరేషన్‌లో పాకిస్థాన్‌కు చెందిన 23 మంది సిబ్బందిని రక్షించినట్లు అధికారులు వెల్లడించారు. సముద్రాల్లో యాంటీ పైరసీలో భాగంగా ఈ ప్రత్యేక ఆపరేషన్ చేపట్టినట్లు తెలిపారు. గల్ఫ్ ఏడెన్‌కు సమీపంలో ఉన్న సోకోట్రా ద్వీపసమూహానికి 90 నాటికల్ మైళ్ల దూరంలో ఇరాన్‌కు చెందిన చేపల బోటు గురువారం హైజాక్‌కు గురైందని, తొమ్మిది





మంది సముద్ర పైరేట్స్ పడవను తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు సమాచారం అందిందని శుక్రవారం రాత్రి భారత నేవీ ప్రకటించింది. ఆ బోటును, సిబ్బందిని రక్షించేందుకు ప్రత్యేక ఆపరేషన్ చేపడుతున్నట్లు వెల్లడించింది. దీంతో తొలుత ఐఎన్ఎస్ సుమేధా సముద్రపు దొంగల అదుపులో ఉన్న 'ఏఐ కంబార్' బోటును అడ్డగించిందని, ఆ తర్వాత ఐఎన్ఎస్ త్రిశూల్ నౌక దానికి తోడైందని అధికారులు చెప్పారు. దాదాపు 12 గంటల ప్రత్యేక ఆపరేషన్ అనంతరం బోటులో ఉన్న పైరేట్లు లొంగిపోయారని తెలిపారు. 23 మంది పాకిస్థాన్ జాతీయులు సురక్షితంగా బయటపడ్డట్లు పేర్కొన్నారు.

FOLLOW US neti_dhatri WATCH US Netidhatri TV FOLLOW US netidhatri FOLLOW US Netidhatri News




# క్రీడాధాత్రి

01-04-2024 సోమవారం

# ట్రోలింగ్‌తో ఉక్కిరిబిక్కిరి..

## హార్దిక్ పాండ్యా కీలక నిర్ణయం.. మూడో మ్యాచ్‌కు ముందే..

ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాపై ట్రోలింగ్ ఇప్పట్లో ఆగేలా లేదు. ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ తమ కెప్టెన్‌ని మార్చాలని తీసుకున్న నిర్ణయం హార్దిక్ కు శరాఘాతంలా మారింది. ఇందులో అతని తప్పేమీ లేకున్నా క్రికెట్ అభిమానులు ప్యాండ్యాను టార్గెట్ చేస్తున్నారు. నెట్టింట పెద్ద ఎత్తున ట్రోల్ చేస్తున్నారు. దీనికి తోడు ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాపై ట్రోలింగ్ ఇప్పట్లో ఆగేలా లేదు. ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ తమ కెప్టెన్‌ని మార్చాలని తీసుకున్న నిర్ణయం హార్దిక్ కు శరాఘాతంలా మారింది. ఇందులో అతని తప్పేమీ లేకున్నా క్రికెట్ అభిమానులు ప్యాండ్యాను టార్గెట్ చేస్తున్నారు. నెట్టింట పెద్ద ఎత్తున ట్రోల్ చేస్తున్నారు. దీనికి తోడు హార్దిక్ కెప్టెన్సీలో వరుసగా 2 పరాజయాలు ఎదురయ్యాయి. దీంతో ఈ విమర్శల దాడి మరింత ఎక్కువైంఇ. ఈ నేపథ్యంలో రాజస్థాన్ రాజయల్స్ తో జరిగే మ్యాచ్ కు ముందు హార్దిక్ పాండ్యా కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ముంబై తన తొలి 2 మ్యాచ్‌లను గుజరాత్, హైదరాబాద్‌తో ఆడింది. ఏప్రిల్ 1న ముంబై హోమ్ గ్రౌండ్ వాంఖడే స్టేడియంలో మూడో మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ కోసం ముంబై జట్టు ఇప్పటికే ముంబై నగరానికి చేరుకుంది. అయితే ఈ మ్యాచ్‌కు ముందు కెప్టెన్ హార్దిక్ ఓ పెద్ద నిర్ణయం తీసుకున్నాడు. ఈ మ్యాచ్‌కు ముందు హార్దిక్ విశ్రాంతి తీసుకోవాలని నిర్ణయించుకున్నాడు. నివేదికల ప్రకారం, హార్దిక్ తన కుటుంబంతో సమయం గడపనున్నాడట.

నివేదికల ప్రకారం, హార్దిక్ ముంబై విమానాశ్రయానికి చేరుకున్న వెంటనే తన ఇంటికి బయలుదేరాడు. ముంబైలోని హార్దిక్ ఇంటికి వెళ్లాడు. ఓవైపు విమర్శలు మరోవైపు రెండు ఓటముల ల తరువాత, హార్దిక్ తన కుటుంబంతో కొన్ని గంటలపాటు కొంత సమయం గడపాలని నిర్ణయించుకున్నాడు. మరి ఈ బ్రేక్ తో తనపై వస్తోన్న విమర్శలకు హార్దిక్ చెక్ పెడతాడో లేదో చూడాలి. ఇదిలా ఉంటే ఐపీఎల్ 17వ సీజన్‌లో ముంబై తమ ఓపెనింగ్ మ్యాచ్‌లో విజయం సాధించలేకపోయింది. చివరిసారిగా



2012లో జరిగిన ఓపెనింగ్ మ్యాచ్‌లో ముంబై విజయం సాధించింది. అప్పటి నుంచి ముంబై తొలి మ్యాచ్‌లో విజయం సాధించలేకపోయింది. ముంబైపై గుజరాత్ టైటాన్స్ విజయం సాధించింది. ఇక రెండో మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ చేతిలోనూ పరాజయం పాలైంది.

### ముంబై ఇండియన్స్ జట్టు:

హార్దిక్ పాండ్యా (కుడి), రోహిత్ శర్మ, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), తిలక్ వర్మ, టీమ్ డేవిడ్, నెహాల్ వధేరా, మహ్మద్ నబీ, పీయూష్ చావ్లా, గెరాల్డ్ కోయెట్జీ, జస్ప్రీత్ బుమ్రా, ల్యూక్ వుడ్, సూర్యకుమార్ యాదవ్, శ్రేయాస్ గోపాల్, ము వినోద్, ము వినోద్, ., రొమారియో షెపర్డ్, అర్జున్ టెండూల్కర్, కుమార్ కార్తికేయ, శివలిక్ శర్మ, అన్షుల్ కాంబోజ్, ఆకాష్ మధ్వల్, నువాన్ తుషార, డెవాల్డ్ బ్రూయిస్, క్వేనా మఫాకా, నమన్ ధీర్.



## ఓటమి తట్టుకోలేక.. రాకెట్‌ను నేలకేసి కొట్టిన పీవీ సింధు

మాడ్రిడ్ స్పెయిన్ మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీలో పీవీ సింధు. క్వార్టర్స్ మ్యాచ్‌లో ఓటమిపాలైంది. థాయిలాండ్‌కు చెందిన సుపనిద కేటితాంగ్ చేతిలో సింధు పరాజయం చవిచూసింది. అయితే ఓటమి తట్టుకోలేక సింధు .. గేమ్ ముగిశాక తన చేతుల్లో ఉన్న రాకెట్‌ను నేలకు కొట్టింది. ఈ ఘటనను నిర్వాహకులు సీరియస్‌గా తీసుకున్నారు. ప్రవర్తన సరిగా లేని కారణంగా.. పీవీ సింధుకు ఎల్లో కార్డు జారీ చేశారు. చైర్ అంపైర్ ఆ కార్డు జారీ చేశాడు. ప్రవర్తన సరిగా లేని షట్లర్లకు ఎల్లో కార్డు జారీ చేస్తుంటారు.

ఆరో సీడ్ సుపనిద కేటితాంగ్ 24-26 21-17 22-20 స్కోరుతో పీవీ సింధుపై విజయం సాధించింది. తొలి గేమ్ 4-8 తేడాతో వెనుకబడి ఉన్న సింధు ఆ తర్వాత తన జోరును పెంచి తొలి గేమ్‌ను 24-26 తేడాతో కైవసం చేసుకున్నది. టోర్నీ నుంచి స్పెయిన్ క్రీడాకారణి కరోలినా మారిన్ తప్పుకోవడంతో ..పీవీ సింధు టోర్నీ ఫెవరేట్‌గా నిలిచారు.

# ధోనికి ఇదే చివరి ఐపీఎల్ మ్యాచ్..?

## విశాఖలో చెన్నై మ్యాచ్‌కు హాట్ కేకుల్లా టికెట్లు..



ఐపీఎల్ అంటేనే క్రేజ్. అదీ దాదాపు ఐదేళ్ల తర్వాత సిటీ ఆఫ్ డెస్టినీ వేదికగా మార్చి 31, ఏప్రిల్ 3న జరగనున్న ఐపీఎల్ మ్యాచ్‌ల నేపథ్యంలో విశాఖ నగరానికి క్రికెట్ ఫీవర్ వచ్చింది. నగరంలోని అన్ని వర్గాలు ప్రస్తుతం టికెట్లను దక్కించుకునే ప్రయత్నంలో పడ్డాయి. విశాఖలోని డాక్టర్ వైఎస్సార్ ఏసీఏ వీడీసీఏ స్టేడియంలో..

ఐపీఎల్ అంటేనే క్రేజ్. అదీ దాదాపు ఐదేళ్ల తర్వాత సిటీ ఆఫ్ డెస్టినీ వేదికగా మార్చి 31, ఏప్రిల్ 3న జరగనున్న ఐపీఎల్ మ్యాచ్‌ల నేపథ్యంలో విశాఖ నగరానికి క్రికెట్ ఫీవర్ వచ్చింది. నగరంలోని అన్ని వర్గాలు ప్రస్తుతం టికెట్లను దక్కించుకునే ప్రయత్నంలో పడ్డాయి. విశాఖలోని డాక్టర్ వైఎస్సార్ ఏసీఏ వీడీసీఏ స్టేడియంలో వాస్తవానికి మార్చి 27 ఉదయం 10 గంటలకు టికెట్ సేల్ ప్రారంభం అయింది. ఆశ్చర్యంగా ప్రారంభమైన కొద్ది నిమిషాల్లోనే టిక్కెట్లన్నీ అమ్ముడుపోయాయని క్రికెట్ ప్రేమికులు వాపోతున్నారు. టికెట్ అమ్మకాలు ప్రారంభం అయిన రోజు ఉదయం 10.10 గంటల ప్రాంతంలో టికెట్లు బుక్ చేసుకునేందుకు యాప్‌లోకి లాగిన్ అయ్యానని, వెయిటింగ్ లిస్ట్ నంబర్ 69 వేలు ఉండటం చూసి షాక్ అయ్యానని నగరానికి చెందిన లోకేష్ అనే ప్రైవేట్ ఉద్యోగి తెలిపాడు. టిక్కెట్లు బుక్ చేసుకునేందుకు దాదాపు 50 నిమిషాల పాటు వేచి చూశామని, చాలాసేపు నిరీక్షించిన తర్వాత అతడి సంఖ్య దగ్గరకు వచ్చిన సమయంలో టిక్కెట్లు మొత్తం అమ్ముడైపోయాయని తెలుసుకుని నిరుత్సాహానికి గురయ్యానన్నాడు. అదే సమయంలో నగరానికి చెందిన బీటెక్ స్టూడెంట్ రవీంద్ర మాట్లాడుతూ.. విపరీతమైన డిమాండ్‌ను ఊహించి అతడి ఐదుగురు స్నేహితులు ఆరోజు ఉదయం 10 గంటల నుంచి టిక్కెట్లు కొనుగోలు చేసేందుకు ప్రయత్నించారని, వారిలో ఒకరికి మాత్రమే అదృష్టవశాత్తూ రెండు టిక్కెట్లు వచ్చాయని చెప్పాడు.

టికెట్ల అమ్మకాలు ప్రారంభం అయిన మొదటి రోజే కొన్ని గంటల్లో అమ్ముడు అయిపోయాయి. తర్వాత ఎప్పుడు చూసినా %ాశీశ్రీం శీబ్% బోర్డ్‌లే. రెండు రోజుల పాటు అలానే ఉంచి ఈలోపు కావాల్సిన వాళ్లకు సెపరేట్ లింక్‌కు పెట్టి అమ్మేసుకున్నారు. ఆ తర్వాత ఈ రోజు మధ్యాహ్నం నుంచి రూ. 1000, రూ. 2,000, రూ. 3000, రూ. 5000 ఉన్న టికెట్లను రూ. 11,000, రూ. 15,000, రూ. 20,000, రూ. 30,000లకు పెంచి



అమ్ముతున్నట్టు వాపోతున్నారు క్రికెట్ ప్రేమికులు. మరీ ఇంత కమర్షియలైజ్ అయితే మ్యాచ్‌లు చూడడం కష్టమే అంటున్నారు సామాన్య క్రికెట్ ప్రేమికులు.

### ధోనీ చివరి మ్యాచ్ అంటూ ప్రచారం..

ఆదివారం జరగనున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్, చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్ టిక్కెట్‌లకు భారీ డిమాండ్ ఏర్పడింది. భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, సీఎస్‌కె కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ ఐదేళ్ల తర్వాత విశాఖపట్నంకు తిరిగి రావడం, ఆ రోజు వారాంతం కావడం ఒక రీజన్ అయితే.. ధోనికి ఇదే చివరి మ్యాచ్ అంటూ కూడా ప్రచారం జరగడంతో ఆదివారం మ్యాచ్ టిక్కెట్‌లకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. మరొకవైపు ఏప్రిల్ 3న విశాఖపట్నంలో డీసీ, కేకేఆర్ మధ్య జరిగే రెండో మ్యాచ్ టిక్కెట్లకు మార్చి 27 సాయంత్రం వరకు అందుబాటులో ఉన్నా.. ప్రస్తుతం ఆ టిక్కెట్లపై ఎవరూ ఆసక్తి చూపకపోవడం విశేషం. సీఎస్‌కే బృందం గురువారమే విశాఖపట్నం చేరుకోగా.. టీమ్ డీసీ జైపూర్‌లో గురువారం రాజస్థాన్ రాయల్స్‌తో మ్యాచ్ ఆడి అక్కడ నుంచి శుక్రవారం విశాఖపట్నం చేరుకుంది.



## మైదానంలో ఆ ఇద్దరి నటనకు ఆస్కార్ ఇవ్వొచ్చు

### సునీల్ గవాస్కర్

శుక్రవారం కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరిగిన మ్యాచ్‌లో ఎవరూ ఊహించని సంఘటన చోటుచేసుకుంది. బద్ధశత్రువులైన విరాట్ కోహ్లీ, గౌతమ్ గంభీర్ ఒకరినొకరు కౌగిలించుకోవడం కెమెరా కంట పడింది. ఈ దృశ్యాన్ని చూసి అక్కడ ఉన్నవారందరూ షాక్ తిన్నారు. దీనిపై మాజీ దిగ్గజ ఆటగాడు సునీల్ గవాస్కర్ తనదైన శైలిలో కామెంట్స్ చేశారు. వారిద్దరి నటనకు ఆస్కార్ అవార్డు ఇవ్వాలంటూ బాంబ్ పేల్చాడు.

### కోహ్లీ, గంభీర్ ఎప్పుడెప్పుడు గొడవ పడ్డారంటే?

2013లో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో తొలిసారి గంభీర్, కోహ్లీ మధ్య గొడవ జరిగింది. ఆ తర్వాత మళ్లీ 2016లో వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం ఏడేళ్ల తర్వాత గత సీజన్‌లో లక్నోలో మళ్లీ వారిద్దరి మధ్య విభేదాలు వచ్చాయి. దీంతో అప్పటి నుంచి ఉప్పు-నిప్పులా ఉంటున్న వీరు నిన్న జరిగిన మ్యాచ్ లో ఒకరినొకరు ఆప్యాయంగా కౌగిలించుకోవడంతో గొడవకు ముగింపు పలికినట్లు అయింది. దీనిపై మాజీ క్రికెటర్లు రవిశాస్త్రి, గవాస్కర్ లు ఘాటుగా స్పందించారు.

వీరి నటనకు ఫెయిర్ ప్లే అవార్డు ఇవ్వాలని శాస్త్రి అంటే.. ఆస్కార్ కూడా ఇవ్వచ్చొని గవాస్కర్ అన్నాడు.

## ఐపీఎల్‌లో ఉతికి ఆరేస్తున్న బ్యాట్స్‌మెన్..


### స్టార్క్‌పై ట్రోలింగ్..!

మిచెల్ స్టార్క్.. ఐపీఎల్ మినీ వేలం తరువాత క్రికెట్ ప్రపంచంలో మారుమోగిపోయింది ఈ పేరు. ఐపీఎల్ చరిత్రలో ఏ ఆటగాడికి దక్కని ప్రైజ్ మనీ ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్‌కు దక్కింది. రూ. 24.75 కోట్లకు వేలంలో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు దక్కించుకుంది. అయితే ఐపీఎల్ ప్రారంభమైన తరువాత స్టార్క్‌పై ఉన్న అంచనాలు అన్ని తొలి రెండు మ్యాచ్‌ల్లో తలకిందులయ్యాయి. ఈ స్పీడ్ స్టార్ నుంచి ఇలాంటి పర్మామెన్స్ ఉ ంటుందని ఎవ్వరూ ఊహించి ఉ ండరు. రెండు మ్యాచ్‌ల్లో మొత్తం 8 ఓవర్లు బౌలింగ్ చేసిన స్టార్క్.. మొత్తం 100 పరుగులు సమర్పించుకున్నాడు. రెండు



మ్యాచ్‌ల్లోనూ కలిపి ఒక్క వికెట్ కూడా పడగొట్టలేకపోయాడు. ఎకానమీ రేటు ఓవర్‌కు 12.50 పరుగులుగా ఉంది.

కేకేఆర్ ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించినా.. స్టార్క్ బౌలింగ్ తీరుపట్ల మాత్రం నెట్టింట ట్రోలింగ్ జరుగుతోంది. ఐస్‌లాండ్ క్రికెట్ కూడా స్టార్క్‌బౌలింగ్‌పై సెటైర్లు వేసింది. ఇది ఐస్‌లాండ్ బీర్ కంటే ఖరీదైనది అంటూ రాసుకొచ్చింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్‌లో నాలుగు ఓవర్లలో 53 పరుగులు ఇచ్చిన స్టార్క్.. ఆర్‌సీబీతో మ్యాచ్‌లో నాలుగు ఓవర్లలో 47 పరుగులను ఇచ్చాడు.



# మార్చిలోనే మే నెల రికార్డులు బద్దలు..

# గ్రేటర్‌లో ఊహించని విధంగా విద్యుత్ వినియోగం

- గ్రేటర్‌లో ఈనెల 28న రికార్డు స్థాయిలో.. 79.48 మిలియన్ల యూనిట్ల వినియోగం
- గత మార్చిలో 67.97మిలియన్ యూనిట్లు మాత్రమే
- ఈ ఏడాది దాదాపు 22.7 శాతం పెరిగిన వినియోగం

**సిటీబ్యూరో, నేటిధాత్రి:**
గ్రేటర్‌లో ఊహించని విధంగా విద్యుత్ వినియోగం నమోదవుతున్నది. ప్రతియేటా వేసవి విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరుగుతున్నప్పటికీ, రికార్డు స్థాయిలో నమోదవుతుండడం చర్చనీయాంశంగా మారింది. విద్యుత్ వినియోగంలో మే నెలలో నమోదయ్యే రికార్డులు ఈసారి మార్చి నెలలోనే నమోదవుతున్నాయి. తాజాగా గురువారం (మార్చి 28న) గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 79.48 మిలియన్ యూనిట్ల రికార్డు స్థాయి విద్యుత్ వినియోగం నమోదైందని అధికారులు తెలిపారు. గతేడాది(2023) మే 19న 79.33 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం అత్యధిక రికార్డుగా నమోదైతే, ఈ ఏడాది మాత్రం మార్చి 28నే దాన్ని మించి నమోదైనట్లు అధికారులు పేర్కొంటున్నారు. గతేడాది మార్చి నెలలో అత్యధిక విద్యుత్ వినియోగం 67.97 మిలియన్ యూనిట్లు మాత్రమే. గతేడాది మార్చి నెల సరాసరి విద్యుత్ వినియోగం 70.96 మిలియన్ యూనిట్లు. దాదాపు 22.7 శాతం పెరుగుదల నమోదైంది. ఈ సీజన్‌లో విద్యుత్ వినియోగం 90 మిలియన్లకు చేరే అవకాశం ఉన్నదని, డిమాండ్ ఎంత పెరిగినా తట్టుకునేందుకు గాను అదనపు లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర అసరమైన ఏర్పాట్లు చేశామని అధికారులు తెలిపారు.

### విద్యుత్ సరఫరాపై 24/7 పర్యవేక్షణ

%గ్రేటర్‌లో విద్యుత్ సరఫరా తీరుపై ప్రతి రోజు ఉదయం 8:30 గంటలకు అన్ని జోన్లు, సర్కిళ్ల పరిధిలోని సీజీఎంలు, ఎస్‌ఈలతో సీఎండీ ముషారఫ్ ఫరూఖీ టెలీకాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు విద్యుత్ డిమాండ్, సరఫరాలో విద్యుత్ అంతరాయాలు, సిబ్బంది హాజరు వంటి నివేదికలు పరిశీలించడం చేస్తున్నారు. దీనికి తోడు సమస్యాత్మక ప్రాంతాల్లో ఆకస్మిక పర్యటనలు చేస్తున్నారు.

### ఫ్యూజ్ ఆఫ్ కాల్ వ్యవస్థ బలోపేతం

అంతరాయం లేని విద్యుత్ సరఫరా కోసం ఫ్యూజ్ ఆఫ్ కాల్ (ఎఫ్‌ఓసీ) కార్యాలయాల బలోపేతం కోసం సీబీడీ లైన్స్ వంటి ఇతర విభాగాలను ఏకీకరణ చేసి ఆపరేషన్ అసిస్టెంట్ ఇంజినీర్లకు బాధ్యతలు అప్పగించారు. గ్రేటర్ పరిధిలోని 212 సెక్షన్ స్థాయి ఎఫ్‌ఓసీల్లో దాదాపు 800 మంది సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటున్నారు. దీనికి తోడు పీక్ అవర్స్ ముగిసే వరకు ప్రతి రోజు 9 గంటల వరకు విధుల్లోనే అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉండేలా సీఎండీ ఆదేశించారు. వారానికి ఒకసారి సీజీఎం, ఎస్‌ఈలు విధిగా బస్తీల్లో, కాలనీల్లో పర్యటించాలని ఆదేశించారు.

## బీఎస్పీ ఎమ్మెల్యే హత్య కేసులో ఆరుగురికి జీవితకాల జైలుశిక్ష



**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
బీఎస్పీ ఎమ్మెల్యే రాజు పాల్ 2005లో హత్యకు గురయ్యాడు. ఆ కేసులో శుక్రవారం ప్రత్యేక సీబీఐ కోర్టు తీరును వెలువరించింది. ఆ కేసులో ఏడుమందిని దోషులుగా ప్రకటించింది. అయితే ఆరుగురికి జీవిత ఖైదు శిక్షను విధించారు. గత ఏడాది మర్డర్‌కు గురైన గ్యాంగ్‌స్టర్ అతిక్ అహ్మద్ కూడా ఈ కేసులో ప్రధాన నిందితుడు. ప్రత్యేక సీబీఐ జడ్జి కవితా మిశ్రా తీర్పును ఇచ్చారు. రంజీత్ పాల్, అబిద్, ఫర్హన్ అహ్మద్, ఇస్రార్ అహ్మద్, జావెద్, గుల్‌హసన్, అబ్దుల్ కావి ఈ కేసులో నిందితులు. ఇస్రార్ అహ్మద్‌కు జీవిత కాల శిక్షను విధించలేదు. ఆరుగురికి జీవిత కాల శిక్షతో పాటు 11.65 లక్షల జరిమానా కూడా విధించారు. ప్రయాగ్‌రాజ్ ఎమ్మెల్యే రాజూ పాల్‌తో పాటు అతని అనుచరులు దేవి దిన్ పాల్, సందీప్ యాదవ్‌లను 2005, జనవరి 25వ తేదీన హత్య చేశారు. 2004 ఉప ఎన్నికల్లో అతిక్ అహ్మద్ సోదరుడు అష్రఫ్‌ను ప్రయాగ్‌రాజ్ వెస్ట్ సీటులో రాజ్ పాల్ ఓడించారు. ఆ కక్షతో బీఎస్పీ ఎమ్మెల్యేపై అప్పట్లో అటాక్ జరిగింది. అష్రఫ్ అహ్మద్‌కు చెందిన 9 మంది గ్యాంగ్.. పాల్ వాహనాన్ని అడ్డుకుని తుపాకులతో కాల్చి చంపారు.

## ఉత్తర భారతంలో గణనీయంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు



**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
దేశ రాజధాని సహా ఉత్తర భారతంలో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతున్నాయి. గత 4 సీజన్ల కంటే 4 శాతం అధికంగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ సీజన్‌లో ఇవాళ ఉదయం 21 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. 37 నుంచి 40 డిగ్రీల వరకు అత్యధిక ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉంది. శనివారం ఉదయం 8:30 గంటలకు గాలిలో తేమ 64 శాతం వరకు నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఇక తెలంగాణ వ్యాప్తంగా కూడా ఎండలు దంచికొడుతున్నాయి. సాధారణం కంటే అధికంగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 40 డిగ్రీల దాకా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో జనాలు బయటకు వెళ్లాలంటేనే భయపడిపోతున్నారు. ఉక్కపోత కూడా అధికమవడంతో జనాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉదయం , సాయంత్రం సమయాల్లోనే ఇంట్లో నుంచి బయటకు వెళ్లాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు.

## కూలిన నిర్మాణంలో ఉన్న వంతెన యూపీలో ఘటన



**లక్నో, నేటిధాత్రి:**
నిర్మాణంలో ఉన్న వంతెనలో కొంత భాగం కూలిపోయింది. వంతెనపై నిర్మిస్తున్న రెండు బీములు కూలిపోయాయి. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరుగలేదు. ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. గఙ్రౌలా గ్రామం నుంచి అమ్రోహాలోని విరంపూర్ గ్రామం వరకు రూ. 83 కోట్ల వ్యయంతో గంగా నదిపై బ్రిడ్జి నిర్మిస్తున్నారు. పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (పీడబ్ల్యూడీ), సేతు నిగమ్ పర్యవేక్షణలో వంతెన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. కాగా, శుక్రవారం అర్ధరాత్రి వేళ వంతెనకు చెందిన రెండు బీములు కూలిపోయాయి. అయితే భారీ గాలితో కూడిన వర్షం వల్ల ఈ సంఘటన జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడలేదని, ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదని చెప్పారు. మరోవైపు నాణ్యత లేని నిర్మాణ సామగ్రిని వినియోగించడం వల్ల ఈ వంతెనకు చెందిన రెండు బీములు కూలినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే అధికారులు వీటిని ఖండించారు.

## లోక్‌సభ సిట్టింగ్ ఎంపీల్లో 44 శాతం మందిపై క్రిమినల్ కేసులు: ఏడీఆర్

- 73 శాతం ఎంపీలు గ్రాడ్యుయేట్లు
- మహిళా ఎంపీలు 15 శాతమే
- ఏడీఆర్ అధ్యయనంలో వెల్లడి

**న్యూఢిల్లీ, నేటిదాత్రి:**
లోక్‌సభ సిట్టింగ్ ఎంపీల్లో 44 శాతం మంది అంటే 225 మందిపై క్రిమినల్ కేసులున్నాయని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్ (ఏడీఆర్) అనే ఎన్జీవో వెల్లడించింది. మొత్తం ఎంపీల్లో 5 శాతం మంది బిలియనీర్లున్నట్టు ప్రకటించింది. ఒక్కొక్కరి సంపద వందకోట్లకు పైగా ఉన్నదని పేర్కొన్నది. గతంలో ఎంపీలు ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్లపై ఏడీఆర్ అధ్యయనం చేసింది. అందులో వివరాలపై నివేదిక విడుదల చేసింది. క్రిమినల్ కేసులు నమోదైన ఎంపీల్లో 29 శాతం మందిపై హత్య, హత్యాయత్నం, మత విద్వేషాలను రెచ్చగొట్టడం, కిడ్నాప్, మహిళలపై నేరాలకు పాల్పడటం లాంటి తీవ్రమైన కేసులున్నాయి. 28 మందిపై హత్యాయత్నం కేసులుండగా.. వారిలో 21 మంది బీజేపీ ఎంపీలు. ఇక మహిళలపై నేరాలకు సంబంధించి 16 కేసులు నమోదు కాగా.. వాటిలో 3 అత్యాచారం కేసులున్నాయి. ఇక ఎక్కువ మంది కోటీశ్వరులు జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్‌కు చెందిన వారే ఉండటం విశేషం. అత్యంత ధనిక ఎంపీల్లో కాంగ్రెస్‌కు చెందిన నకుల్‌నాథ్ మొదటిస్థానంలో ఉండగా.. తర్వాతి స్థానాల్లో కాంగ్రెస్‌కే చెందిన డీకే సురేశ్, ఇటీవల వైసీపీని వీడిన కనుమూరు రఘురామకృష్ణరాజు ఉన్నారు. యూపీ, మహారాష్ట్ర, బీహార్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ఎంపీలపైనే ఎక్కువగా క్రిమినల్ కేసులున్నాయి. సగానికిపైగా ఎంపీలపై కేసులున్నాయి. ఇక ఎంపీల విద్యార్హత విషయానికొస్తే 73 శాతం మంది ఎంపీలు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసినట్టు తేలింది. మొత్తం 514 ఎంపీ సీట్లలో కేవలం 15 శాతం మాత్రమే మహిళా ఎంపీలుండటం గమనార్హం.

## ఆకాశ్ క్షిపణి వీడియోను రిలీజ్ చేసిన ఇండియన్ ఆర్మీ



**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
ఆకాశ్ మిస్సైల్ కి సంబంధించిన వీడియోను ఇవాళ ఇండియన్ ఆర్మీ షేర్ చేసింది. టార్గెట్ ఎంగేజ్మెంట్ సామర్థ్యాన్ని ఆ మిస్సైల్ ప్రదర్శించింది. క్షిపణి వ్యవస్థ ఎలా పనిచేస్తుందో ఆ వీడియోలో చూపించారు. సముద్ర తీరం వద్ద ఆ క్షిపణిని పరీక్షించారు. తమ చూపు నుంచి ఎవరూ తప్పించుకోలేరని ఆ వీడియోలో వార్నింగ్ ఇచ్చారు. ఆకాశ్ మిస్సైల్ ప్రాణాంతకమైందని ఆ వీడియోలో పేర్కొన్నారు. హై ఆల్టిట్యూడ్‌లో చాలా కచ్చితత్వంతో టార్గెట్‌ను మిస్సైల్ ధ్వంసం చేసినట్లు వీడియోలో చూపించారు. ఆర్మీ, ఎయిర్, డిఫెన్స్ థీమ్‌తో ఆ వీడియోను ప్రజెంట్ చేశారు. 10 నుంచి 40 కిలోమీటర్ల ఎత్తులో విహరించే డ్రోన్లను ఆకాశ్ మిస్సైల్ కూల్చివేయగలదు. మిస్సైల్ వంకలు తిరుగుతూ కూడా టార్గెట్‌ను చేరుకున్నది. ఆర్మేనియా దేశానికి ఈ క్షిపణిని ఎగుమతి చేస్తున్నట్లు తెలుస్తోంది.

# సిరియాపై ఇజ్రాయెల్ దాడి.. 42 మంది సైనికుల మృతి




**అలెప్పో, నేటిధాత్రి:**
సిరియాపై ఇజ్రాయెల్ విరుచుకుపడింది. అలెప్పో సమీపంలో ఇజ్రాయెల్ సైన్యం, తిరుగుబాటు వర్గాల వైమానిక దాడుల్లో తీవ్ర ప్రాణ, ఆస్తి నష్టం జరిగిందని సిరియా సైనిక వర్గాలు తెలిపాయి. ఈ దాడుల్లో సైనికులతోపాటు సాధారణ పౌరులు కూడా ప్రాణాలు కోల్పోయారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు ధ్వంసమయ్యాయి. అలెప్పో, దాని పరిసర ప్రాంతాలపై తిరుగుబాటు వర్గాలు విరుచుకుపడ్డాయని సిరియా ప్రభుత్వ మీడియా తెలిపింది. యుద్ధాన్ని పరిశీలిస్తున్న బ్రిటన్‌కు చెందిన సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ సంస్థ తెలిపిన వివరాల ప్రకారం, అలెప్పో సమీపంలో ఇజ్రాయెల్ జరిపిన దాడిలో దాదాపు 42 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఇరాన్ మద్దతుగల హిజ్బుల్లా ఉగ్రవాదులు సిరియాలో ఉండటంతో ఈ దాడులు జరిగినట్లు తెలుస్తున్నది.

## నైపుణ్యాలు పెంపొందించుకునేందుకు. మళ్లీ యూనివర్సిటీలకు 40ం వయస్కులు



**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
కృత్రిమ మేధ రాకతో అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయి. అందుకు తగ్గట్టుగా నైపుణ్యాలు పెంపొందించుకునేందుకు తమ దేశ ప్రజలను సింగపూర్ మళ్లీ యూనివర్సిటీల బాట పట్టిస్తున్నది. ఇందుకోసం పూర్తికాల డిప్లొమా కోర్సును రూపొందించింది. 40 ఏండ్ల పైబడినవారు ఈ కోర్సులు చదవడానికి 90 శాతం ఫీజు రాయితీ కూడా అందిస్తున్నది. ప్రస్తుతం 40 ఏండ్ల పైబడిన ఉద్యోగులు తాము 20 ఏండ్ల క్రితం చదువుకున్న చదువులకు, ఇప్పటి చదువులకు ఎంతో మార్పు ఉంటుందని ఆ దేశ పార్లమెంట్ ఎంపీ టాన్ ఊ మెంగ్ తెలిపారు. 'అనుభవజ్ఞులైన ఉద్యోగులు తమ జీవితానుభవాలను. జీవన నైపుణ్యాలను తరగతి గదిలోకి తీసుకొస్తారు. అలాగే యువ విద్యార్థులతో కలిసి వారు కొత్త నైపుణ్యాలు నేర్చుకొంటారు' అని మెంగ్ అభిప్రాయపడ్డారు.

## ఓల్డ్ స్క్రాప్ గోదాంలో అగ్నిప్రమాదం



**శంషాబాద్ రూరల్,నేటిధాత్రి:**
నివాస ప్రాంతాల్లో ఉన్న ఓల్డ్ స్క్రాప్ గోదాంలో శుక్రవారం అగ్నిప్రమాదం సంభవించింది. భారీ ఎత్తున మంటలు ఎగిసిపడటంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఈ ఘటన శుక్రవారం శంషాబాద్ పట్టణంలో జరిగింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. శంషాబాద్ పట్టణంలోని రాళ్లగూడ రోడ్డులో ఉన్న కేజీఎస్ ఓల్డ్ స్క్రాప్ గోదాంలో ఉదయం 10 గంటల సమయంలో అగ్నిప్రమాదం జరిగినట్టు సమాచారం రావడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, ఫైర్, మున్సిపల్ సిబ్బంది కలిసి మంటలు అదుపుచేశారు. నివాస ప్రాంతాల్లో గోదాంలకు అనుమతి ఇవ్వకూడదని స్థానికులు కోరారు. స్థానిక మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలన్నారు. గోదాం చుట్టూ ఉన్న చెత్తకు ఎవరో నిప్పుపెట్టారని, దీంతో అగ్నిప్రమాదం సంభవించిందని గోదాం యజమాని మహ్మద్ జహంగీర్ తెలిపారు. దాదాపు రూ. 10 లక్షల మేరకు ఆస్తి నష్ట జరిగినట్టు పేర్కొన్నారు. లక్షకు పైగా జనాభా ఉన్న ఈ ప్రాంతంలో ఒక ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ బాలరాజు తెలిపారు.

## భూ వివాదం నేపథ్యంలో సోదరుడి మీదకు ట్రాక్టర్ నడిపిన వ్యక్తి



**లక్నో, నేటిదాత్రి:**
భూ వివాదం నేపథ్యంలో ఒక వ్యక్తి దారుణానికి పాల్పడ్డాడు. సోదరుడి మీదకు ట్రాక్టర్‌ను నడిపి చక్రాలతో తొక్కించాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్‌లోని సహరాన్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. తివాయా గ్రామానికి చెందిన అన్నాదమ్ములైన రామ్‌కుమార్, ఓంకుమార్ మధ్య పూర్వీకులకు సంబంధించిన భూమిపై వివాదం ఉంది. ఈ నేపథ్యంలో ఈ నెల 28న వారిద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. కాగా, ట్రాక్టర్‌పై ఉన్న రామ్‌కుమార్ ఆగ్రహంతో రగిలిపోయాడు. ఎదురుగా ఉన్న సోదరుడైన 65 ఏళ్ల ఓంకుమార్ మీదకు ట్రాక్టర్‌ను దూకించాడు. ఇటుక గోడను ఢీకొట్టి మరీ సోదరుడ్ని ట్రాక్టర్ చక్రాలతో తొక్కించాడు. దీంతో తమ్ముడు ఓంకుమార్ తీవ్రంగా గాయపడ్డాడు. అతడ్ని కాపాడేందుకు ప్రయత్నించిన ఓంకుమార్ భార్య కూడా గాయపడింది. మరోవైపు ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ట్రాక్టర్ టైర్ల కింద నలిగిన ఓంకుమార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని, అతడి పరిస్థితి సీరియస్‌గా ఉందని తెలిపారు. కాగా, ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన ఈ షాకింగ్ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# ఎంపికైతే ఏం చేస్తారో నిలదీయాలి !



నేటిధాత్రి డెస్క్:

పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ..ఎన్నికయ్యే పార్లమెంట్ సభ్యులు ఏం చేయబోతున్నారో ముందే ప్రకటించాలి. తమ హామీలను ప్రజల ముందుంచాలి. సమస్యలను పార్లమెంటులో ఎలా చర్చిస్తారో చెప్పాలి. ఎందుకంటే పార్లమెంట్‌లో చర్చలకు అవకాశం రావడం లేదు. గత పదేళ్లుగా ఏ అంశాన్ని కూడా చర్చించడానికి బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం ముందుకు రావడం లేదు. ఈ క్రమంలో బిజెపి అభ్యర్థులను ఈవిషయంలో ప్రజలు నిలదీయాలి. మీరు సమస్యలు చర్చించే స్వేచ్ఛను మీకు పార్టీ ఇస్తుందా అని అడగాలి. నియోజకవర్గ సమస్యలను చర్చించే అవకాశం ఏ ఒకక ఎంపికి కూడా రావడం లేదు. పార్లమెంట్ సమావేశాలు ఎన్నిసార్లు జరిగినా మొక్కుబడిగా ముగించేస్తున్నారు. ఏటా రెండుమూడు సార్లు సమావేశాలు జరుగుతున్నా ప్రధాన సమస్యలపై చర్చించేందుకు అధికార బిజెపి ముందుకు రావడం లేదు. గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి నేతలు కూడా ప్రజల సమస్యలపై చర్చించాలన్న ఇంగితాన్ని ప్రదర్శించడం లేదు. పార్లమెంట్ ఉన్నదే ప్రజల సమస్యలపై చర్చించడానికి అన్న స్పృహ లేకుండా కాలాన్ని గడిపేశారు. కొత్తగా 400 సీట్లు అన్న లక్ష్యంతో ఎన్నికల బరిలోకి దిగుతున్న బిజెపి ఇందుకు తగిన హామీని ఇస్తుందా అన్నది చూడాలి. పార్లమెంట్ సమావేశాలు మొక్కుబడిగా జరుగుతున్న వేళ..ఎంపిలను ఎన్నుకుని ఏం లాభం అన్న అనుమానం కలుగుతోంది. ఈ తరహా ప్రజాస్వామ్యం ఆందోళనకరం కాక మరోటికాదు. ప్రజలు అనేకానేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. పెట్రో ధరల దాడితో సామాన్యులు అతలాకుతలం అవుతున్నారు. ధరలు దాడి చేస్తున్నాయి. జిఎస్టీ పేరుతో బాదేస్తున్నారు. ఇవన్నీ ఎవరికి చెప్పుకోవాలి. ఎవరు వీటిని చర్చించి నిర్ణయిస్తారు. కేవలం పార్లమెంటుకు మాత్రమే చర్చించే అవకాశం ఉంది. కాబట్టి ఎంపిలు ఇప్పటినుంచి ఈ సమస్యలపై సిద్దంగా ఉండాలి. పార్లమెంటులో తమకు మెజార్టీ ఉందికదా అని అధికారపార్టీ సమస్యలపై ఇంతకాలం పెద్దగా చర్చకు పూనుకోలేదు. ఇంతకన్నా దారుణం ఉండదు. నిజానికి దేశంలో నేటికీ పంటల కొనుగోళ్లకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. మద్దతు ధరలకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను ఎలాగైనా కొనుగోలు చేసి... వాటిని ప్రజలకు చేర్చాలన్న విధానాలూ లేవు. పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయ విధానం, ఆహార పంటల ఎగుమతుల విధానాలను అమలు చేయడం లేదని వ్యవసాయ నిపుణులు ఎప్పటినుంచో మొత్తుకుంటు న్నారు. కందుల కొనుగోళ్లకు సంబంధించి ఇప్పటివరకు స్పష్టత లేదు. మార్క్‌ఫెడ్ రంగంలోకి దిగలేదు. ఇప్పటికే రైతులు పంటను అమ్మడానికి సిద్దం చేశారు. ఓవైపు కందిపప్పు ధరలు అమాంతంగా పెరుగు తున్నా.. కందులకు మాత్రం ధరలు మాత్రం రైతులకు దక్కడం లేదు. మార్కెట్‌లో సామాన్యులకు పప్పుల ధరలు అందనంతగా పెరిగాయి. సాగుచట్టాలను బలవంతగా రుద్దేందుకు యత్నించిన కేంద్రం ..పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయ విధానాలను నేటికీ రూపొందించడంలేదు. నిజానికి సాగుచట్టాల్లో ఇవన్నీ పొందుపర్చి ఉంటే ఆందోళనలు జరిగి వుండేవి కాదు. ఏ రాష్ట్రంలో ఏ పంట పండుతుందో లెక్కలు వేయాలి. ఏపంట పండించాలో కూడా లెక్కలు వేయాలి. దేశానికి ఏ పంటలు అవసరమో ప్రణాళిక సిద్దం చేయాలి. కానీ అలా జరగగడం లేదు. పార్లమెంటులో ఈ సమస్యలపై సమగ్రంగా చర్చించడం లేదు. రాజ్యాంగం మేరకు అవసరమైనన్ని రోజులు సమావేశాలు నిర్వహించడం, తమకు అనుకూలమైన బిల్లులు రూపొందించడం..ముగించడం అన్న ప్రక్రియను బిజెపి ఎంచుకుంది. ఇది ఎవరికి లాభమో ప్రజలు ఆలోచన చేయాలి. ఇకపోతే ఎన్నికల ముందు గ్యాస్, పెట్రో ధరలను తగ్గించడం, తరవాత పెంచుతూ పోతే ప్రజలు ఏం కావాలన్న కనీస జ్ఞానం కూడా పాలకులకు ఉండడం లేదు. ఈ దేశంలో అనుత్పాదక రంగాలను పెంచి పోషిస్తున్నారు. దుబారా ఖర్చులు చేస్తున్నారు. వీటి గురించి ఎవరు కూడా నిలదీయడం లేదు. బ్యాంకులను ముంచినోళ్లను.. కంపెనీలు పెట్టి రుణాలు ఎగ్గొట్టినోళ్లను వెనకేసుకుని వస్తున్న మోడీ ప్రభుత్వం రైతులకు సంబంధించి ఆమోదయోగ్య విధానాలను మాత్రం రూపొందించడం లేదు. పంటల కొనుగోళ్లను రాష్ట్రాలకు వదిలేయడం వల్ల ధాన్య సేకరణ అన్నది ఇప్పటికీ ఓ మిధ్యగా మారింది. మిర్చి,పత్తి, వరి తదితర పంటలకు సేకరణ విధానం లేక పోవడంతో రైతులు నష్టపోతున్నారు. పంటలు మార్కెట్‌కు తరలిస్తున్నా..గిట్టుబాటు ధరలు రావడం లేదు. ఈ దశలో వారివద్దనుంచి పంటలను కనీస మద్దతు ధరలకు కొనుగోళ్లు చేసేలా చర్యలు తీసుకోవాలి. వారిని ఆదుకునేందుకు ఎంత సాయం చేసినా దేశ అభివృద్ధికి పునాది పడినట్లే. రైతుల్లో నైరాశ్యం నెలకొంటే దేశానికే ప్రమాదం. ఇది గమనించని పాలకులు తాము అనుసరిస్తున్న విధానాల వల్ల వ్యవసాయం భారంగా మారుతోంది. పంటలు పండించిన రైతులను ఆదుకునేందుకు కేవలం పంటలను మద్దతు ధరలు ఇచ్చి కొనుగోలు చేయాలని ఏటా ఆందోళన లు చేస్తున్నా, రోడ్డెక్కుతున్నా ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు కూడాలేదు. తమ పంటను కొనుగోలు చేయాలంటూ ఆందోళనలకు దిగడం పరిపాటే అన్న ధోరణిలో ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంది. ధరలు పెరుగుతున్నా పండిన పంటను ప్రజలకు చేరువ చేయడంలో ప్రభుత్వం విఫలం అవుతోంది. ఇలాంటి ఆందోళనలు లేకుండా ముందస్తు చర్యలకు ఉపక్రమించడం లేదు. సహకార సంఘాలు, మార్కెట్ కమిటీలు ఉన్నా లాభం లేదన్న పరిస్థితి ఏర్పడింది. సిసిఐ, మార్క్‌ఫెడ్ లాంటి సంస్థలు ఉన్నా న్యాయం జరగడం లేదు. ఇలా ఎంతకాలం రైతులు ఆందోళనలకు దిగాలో పాలకులు చెప్పాలి. ఇవన్నీ చెప్పుకోవడానికి వేదిక లేదు. చర్చిద్దామంటే పార్లమెంటులో అవకాశం ఇవ్వడం లేదు. అందువల్ల ఎన్నికల ముందే ప్రజలు పార్లమెంట్ చర్చలపై నిలదీయాలి. అప్పుడే పాలకులుగా ఉన్నవారు,ఓట్లు అడుగుతున్న వారు తప్పులు గుర్తిస్తారు. పాలకులంటే దేవలోకం నుంచి దిగివచ్చినట్లుగా చూసే రోజులు పోవాలి. ప్రజాస్వామ్యంలో కూడా రాచరిక పోకడలను అనుసరిస్తున్న వారికి ఓటుతో బుద్ది చెప్పాలి. ప్రజలు కూడా తాయిలాలకు లొంగి ఓటేసినంత కాలం ఇలాంటి దౌర్భాగ్యపు పాలన తప్పదు. అందువల్ల తాయిలాలకు లొంగకుండా సమస్యలపై నిలదీసే ధైర్యం తెచ్చుకోవాలి.

# సహకార రంగం బలోపేతం కావాలి

➤రైతులను ఆదుకునేలా కమిటీల ఏర్పాటు ➤దుబారాను అరికట్టకపోతే ఖజానాపై భారం

హైదరాబాద్,నేటిధాత్రి:

సహకార వ్యవస్థలో దగుల్బాజీలు చేరడం వల్ల అది నిర్వీర్యం అవుతోంది. రైతులను ఆదుకుని వారికి అండగా నిలవాల్సిన సహకారరంగం పూర్తిగా కట్టుతప్పింది. సహకార బ్యాంకులు తమ విధానాలను పూర్తిగా తుంగలో తొక్కాయి. నిజానికి గ్రామస్థాయిలో సహకార రంగం బలంగా ఉంటే.. రైతులు బలపడతారు. సహకారరంగంతో పాటు మార్కెట్ వ్యవస్థ కూడా బలంగా ఉండాలి. తెలంగాణలో రైతు సమన్వయ సమితులు ఏర్పాటు చేసినా అవి కేవలం ఓ రాజకీయ కమిటీలుగా పనిచేసాయి. పదవుల కోసం సృష్టించిన కమిటీలుగా దిష్టిబొమ్మలులగా నిలిచాయి. దీనిని ప్రకటించినప్పుడు ఆనాటి సిఎం సిఎం కెసిఆర్ ఎన్నో ఆదర్శాలు ప్రకటించారు. రైతు సమన్వయ సమితులు ఎక్కడా ఒక్కరైతు సమస్యను పరిష్కరించిన దాఖలాలు లేవు. మార్కెట్లో రైతులు పడిగాపలు కాసినా, ధరలు రాక అవస్థలు పడ్డా,,ధాన్యం తడిసి నెత్తీనోరు మొత్తుకున్నా దానికి నాటి ఛైర్మన్‌గా, నేడు ఎమ్మెల్యేగా ఉన్న పల్లా రాజేశ్వరరెడ్డి ఎక్కడా కానరాలేదు. నిజానికి రైతులకు అండగా ఉండాల్సిన సమన్వయ సమితులు ఉత్సవ విగ్రహాల్లా మారాయి కనుకనే రైతులపై కేంద్రంతో పోరాడుతున్నారు. తెలంగాణకు సంబంధించి రైతువిధానాలు రూపొందించడంలో ఈ సమితి పూర్తిగా విఫలం అయ్యింది. రైతులు తమ బాధలు పడలేక అందరి లాగే తానూ ఏదో పట్నం వెళ్లి పనిచేసుకుంటూ పొట్ట పోసుకుంటానని నిర్ణయించు కుంటే..ప్రజల గతేం కానుందో ఊహించుకోవాలి. వ్యవసాయం పడావు పడితే ప్రజలకు అన్నపానీయాలు దొరకవు...ఆధునిక యువతకు వ్యవసాయంపై బొత్తిగా అవగాహన లేకపోవడం కూడా మనకు ప్రమాదమే... అందుకే వ్యవసాయాన్ని ప్రాథమిక స్థాయి నుంచి విద్యలో పాఠ్యాంశంగా చేర్చాలి. అప్పుడే ప్రజలకు అవగాహన పెరుగుతుంది. రైతులకు కావాల్సింది సకాలంలో నీరు రావడం.. నిరంతరాయంగా విద్యుత్ అందుబాటులో ఉండడం.. పెట్టుబడి కోసం బ్యాంకులు విరివిగా రుణాలు ఇవ్వడం..ఇవన్నీ సక్రమంగా జరిగిన తరవాత పంటలను ఎలాంటి పేచీలు లేకుండా కొనుగోలు చేయడం.. ఇలా చేస్తే మన పొలాల్లో వారు బంగారాన్నే పండిస్తారు. అందుకు అవసరమైన వాతావరణం సృష్టించాలి. రైతులకు అలక రాకుండా.. వారు నైరాశ్యం చెందకుండా వెన్నుతట్టి ప్రోత్సహించాలి. రతైఉబంధు పేరుతో దుబారాగ చేయడం కూడా సరికాదు. వ్యవసాయాన్ని పండగ చేయాలన్న ఆలోచనతో కార్యాచరణకు దిగాలి. వ్యవసాయం దండుగ అన్న నానుడి నుంచి వ్యవసాయం పండుగ అనేలా చేయాలి. రైతులు నిశ్చింతంగా వ్యవసాయం చేయొచ్చు అన్న భావన కలిగించాలి. గత పదేళ్లలో తీసుకున్న చర్యలు మేలుచేసేవిగా లేవనే చెప్పాలి. పంటల కొనుగోళ్ల సమయంలో రైతులకు ఆందోళన లేకుండా పంటలను అమ్ముకోవడం లేదు. నిశ్చింతంగా మార్కెట్‌కు వచ్చి పంటలను చక్కగా అమ్ముకోగలిగేలా మార్కెట్ విధానాలు అవలంబించాలి. అప్పుడే సంపూర్ణ ప్రోత్సాహం దక్క గలదు. అయితే మార్కెటింగ్ వ్యవస్థ ఒక్కటే సక్రమంగా లేకపోవడంతో ఏటా రైతులు పండించిన పంటలను మద్దతు ధరలకు అమ్ము కోలేక పోతున్నారు. ఆర్థికంగా అండగా నిలవాలన్న విధంగా కార్యక్రమాలు చేయాలి. అప్పుడే దేశం కూడా ఆర్థికంగా పుంజుకుంటుంది. ప్రజలకు తక్కువ ధరలో ఆహారధాన్యాలు అందుతాయి. ఎగుమతుల ద్వారా విదేశీమారకం సంపాదించుకో గలుగుతాం. ఆలా చేయనంత కాలం భారత అన్నదాతల తలరాత మారదు. కేవలం రైతుబంధు, ఉచిత విద్యుత్ సరఫరాతో సత్ఫలితాలు రావని గుర్తించడం లేదు. రైతుబంధులోనూ వ్యవసాయం చేయని వారి ఖాతాల్లో నగదు పడిపోతోంది. దీనిని సమీక్షించాల్సిన అవసరం ఉంది. పోరంబోకు భూములున్న వారికి రైతుబంధు పేరుతో లక్షల్లో జమ చేసారు. దీనిపై సమీక్షించాలి. ఇలా డబ్బు వృధాను అరికట్టాలి. వ్యవసాయం చేస్తున్నా రా లేదా.. ఆ భూముల్లో ఏ పంటలు పండుతున్నాయో గుర్తించాలి. ఇలాంటి భూములకు ఉచిత విద్యుత్ ఇస్తూ గృహవినియోగదారులపై ఛార్జీల భారం మోపడం సరికాదు. నీటిసౌకర్యం పెరగడంతో తెలంగాణలో ధాన్యం దిగుబడులు కూడా పెరిగాయి. అయితే ఈ మేరకు కొనుగోళ్లు మాత్రం సాగడం లేదు. చివరి గింజవరకు ధాన్యం కొంటామన్న ప్రకటనకు కట్టుబడి విస్తృత ఏర్పాట్లు చేయాలి. తెలంగాణలో చేపట్టిన రైతుబంధు పథకం ఎంతగా దుర్వినియోగం అయ్యిందో చూశాం. దీనిని గొప్పగా చెప్పుకోవడం సిగ్గుచేటు. వారికి అందించిన పెట్టుబడి ప్రోత్సాహకం అన్నది వారిలో భరోసా కల్పించేదిగా మాత్రమే ఉండాలి. రైతును రాజు చేసేందుకు, వ్యవసాయాన్ని పండగ చేసేందుకు తీసుకొచ్చిన రైతుబంధు పథకం కేవలం ఓట్ల పథకంలా మారిందు. చెరువుల పునురుద్దరణ కార్యక్రమాలు డొల్ల అని తేలాయి.

# నియోజకవర్గం అభివృద్ధే మన లక్ష్యం

➤పార్టీ మారినా ఫరవాలేదన్న కార్యకర్తలు
➤కాంగ్రెస్‌లో చేరికపై అనుయాయులతో కడియం చర్చ
➤కావ్యను ఆశీర్వదించాలని కార్యకర్తలకు వినతి
➤పార్టీలో సమన్వయ లోపం ఉందన్న కావ్య
➤పార్టీ శ్రేణులు ఎవ్వరూ సహకరించలేదని ఆరోపణ



హైదరాబాద్,నేటిధాత్రి:

భారాస నేతలు అయోమయంలో ఉన్నారని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆ పార్టీని వీడేందుకు సిద్ధమైన ఆయన తదుపరి కార్యాచరణపై దృష్టి సారించారు. కాంగ్రెస్ ఆహ్వానం నేపథ్యంలో ఆ పార్టీలో చేరేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈమేరకు కుమార్తె కావ్యతో కలిసి మంత్రుల నివాస ప్రాంగణంలో తన అనుచరులతో సమావేశమయ్యారు. కాంగ్రెస్ నేతలు తనను పార్టీలోకి ఆహ్వానించారని, రెండ్రోజుల్లో నిర్ణయం ప్రకటిస్తానని చెప్పినట్టు తెలిపారు. కడియం ఏ నిర్ణయం తీసుకున్నా మద్దతిస్తామని ఆయన అనుచరులు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా భారాస బలహీనపడిందన్న కడియం.. పార్టీ నేతల నుంచి సహకారం లభించలేదని తెలిపారు. ఓడిపోయే పార్టీ నుంచి పోటీ వద్దని కావ్య అనుకున్నట్టు చెప్పారు. కాంగ్రెస్ నుంచి పోటీ చేయమని పిలుపు వచ్చిందని, అందరి అభిప్రాయం మేరకు నిర్ణయం ఉంటుందన్నారు. ఆరూరి రమేష్ వద్దంటేనే కావ్యకు టికెట్ ఇచ్చారని చెప్పారు. తనను విమర్శించే నైతిక హక్కు ఎవరికీ లేదన్న ఆయన.. కావ్యను నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. ఈమేరకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి కీలక ప్రకటన చేశారు. స్టేషన్ ఘన్‌పూర్ కార్యకర్తలతో కడియం శ్రీహరి శనివారం నాడు సమావేశం అయ్యారు. పార్టీ మారుదామా వద్దా అని కార్యకర్తలను కడియం అడిగారు. బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోలేమని కడియంకు కార్యకర్తలు చెప్పారు. మీరు ఏ నిర్ణయం తీసుకున్నా మీ వెంటే ఉంటామని ఏక వాక్య తీర్మానాన్ని కడియం శ్రీహరి అనుచరులు చేశారు. అయితే కార్యకర్తల నిర్ణయాన్ని బట్టి తాను నడుస్తానని కడియం తెలిపారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ.. తాను పార్టీ మారుతున్నానంటే బీఆర్ఎస్ పార్టీకి భయమెందుకని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు పసునూరి దయాకర్, ఆరూరి రమేష్ పార్టీ మారితే లేని అభ్యంతరం తన విషయంలో ఎందుకని నిలదీశారు. తన రాజకీయ జీవితంలో ఒక్క అవినీతి ఆరోపణ లేదని చెప్పారు. తనపై ఒక్క పెట్టి కేసు కూడా లేదన్నారు. తన కుమార్తె కడియం కావ్యకు ఎంపీ టిక్కెట్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని తెలిపారు. ఉద్యమ కారులకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేసిందేమి లేదన్నారు. తనకు వచ్చిన అవకాశాన్ని నియోజకవర్గ అభివృద్ధి కోసం ఉపయోగిస్తానని తెలిపారు. జిల్లాల్లో పక్క నియోజకవర్గాల్లో అభివృద్ధి జరిగిందని.. ఒక్క స్టేషన్ ఘన్‌పూర్ మాత్రమే వెనుకపడిందని కడియం శ్రీహరి అన్నారు. అలాగే బీఆర్ఎస్‌పై కడియం కావ్య తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ నేతలు దందాలు ఎక్కువ చేస్తుంటారని ఆరోపించారు. పార్టీ మారక ముందే తమపై విమర్శలు చేస్తున్నారన్నారు. రాజయ్య ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తాము ప్రతిపక్షంలో ఉన్నట్లుండేదని చెప్పారు. ఇప్పుడు కూడా అధికారులు తమ మాట వినడం లేదని కావ్య తెలిపారు. ఎన్ని రోజులు ఈ పరిస్థితి అని కడియం శ్రీహరి ఆలోచించారని పేర్కొన్నారు. అందుకే కడియం శ్రీహరి సమక్షంలోనే బీఆర్ఎస్‌పై కావ్య విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ నుంచి వచ్చిన ఆహ్వానంపై సమాలోచనలు జరిపామని తెలిపారు. గత కొంతకాలంగా పార్టీలో నాయకుల మధ్య వచ్చిన విభేదాల కారణంగానే తాము పార్టీ వీడేందుకు సిద్ధమైనట్లు ప్రకటించారు. బీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తే తనను గెలిపించే వాతావరణం ఇక్కడ లేదని అయినా పార్టీ టికెట్ ఇస్తే పోటీ చేసేందకు సిద్దపడినట్లు పేర్కొన్నారు. తమకు ఎవరూ మద్దతు ఇచ్చే పరిస్థితులు లేని కారణంగానే పోటీ నుంచి తప్పుకున్నట్లు వివరించారు. ఈ విభేదాలు, నాయకుల మధ్య సమన్వయ లోపమే బీఆర్ఎస్ ప్రతిష్ఠను దిగజారుస్తోందని తెలిపారు. తమ నియోజకవర్గాన్నికి ఈ మధ్య కాలంలోనే మాజీ మంత్రి హరీష్ రావు వచ్చినటప్పుడు కూడా సమన్వయ లోపం కొట్టొచ్చినట్లు కనిపించిందన్నారు.

# ఊసరవెల్లి, పాములకన్నా డేంజర్

➤ఎకురువృద్దులుగా ఉంటూ బిఆర్ఎస్‌కు ద్రోహం
➤ఎరాజకీయంగా ఎదిగేలా చేసినా పార్టీకి ద్రోహం
➤ఎచెడ్డీ గ్యాంగులా..పార్టీ మారే గ్యాంగు ఇది
➤కెకె, కడియంలపై ఎర్రోళ్ల శ్రీనివాస్ విమర్శలు



హైదరాబాద్,నేటిధాత్రి:

పార్టీ వీడిన కే కేశవరావు, కడియం శ్రీహరి.. ఊసరవెల్లి, పాము లాంటోళ్లు అని బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ తీవ్ర విమర్శలు చేశారు. ఊసరవెల్లి ప్రమాదంలో ఉన్నప్పుడు మాత్రమే రంగులు మారుస్తదట. పాము గడ్డ సమయంలోనే తనను ఎవరైనా కొట్టి చంపుతారని అనుకున్నప్పుడు అది పడగ విప్పి కాటేస్తదట. కేకే, కడియం ఈ రెండింటి కంటే ప్రమాదకరం అని ఎర్రోళ్ల శ్రీనివాస్ ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో ఎర్రోళ్ల శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు.

కురు వృద్ధులైన కేకే, కడియం శ్రీహరి బీఆర్ఎస్ పార్టీలో అనేక పదవులు అనుభవించి, అవకాశాలు పొంది ఇవాళ పార్టీ మారుతుంటే సిగ్గు అనిపిస్తుంది. ఎందుకంటే రాజకీయాల్లో వెంటిలేటర్ మీద ఉన్న వీళ్లకు కేసీఆర్ ఆక్సిజన్ ఇచ్చి బతికించుండు. కాంగ్రెస్, టీడీపీలో ఉన్న ఈ లీడర్లకు ఏముండే. కడియం శ్రీహరిని 2014లో వరంగల్ ఎంపీని చేశాం. 2016లో ఎమ్మెల్సీని చేసి డిప్యూటీ సీఎం ఇచ్చాం. అదే విధంగా 2021లో ఎమ్మెల్సీ రెన్యువల్ చేశాం. 2023లో ఎమ్మెల్యేను చేశాం. అది కూడా ఎమ్మెల్సీ పదవి కాలం నాలుగేండ్లు ఉన్నప్పటికీ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి కేసీఆర్ గెలిపించారని అన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేను వదిలేసి కడియం శ్రీహరికి కేసీఆర్ అవకాశం ఇచ్చారు. నా బిడ్డకు టికెట్ కావాలంటే వరంగల్ ఎంపీ టికెట్ ప్రకటించారు కేసీఆర్. ఇవాళ గమ్మత్తు ఏంటంటే.. రాజకీయాలకు విలువలు ఉన్నాయా..? అనిపిస్తుంది. మార్చి 27న కేసీఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు కడియం కావ్య. 28న సాయంత్రం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఉత్తరం రాశారు అని ఎర్రోళ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదన్నారు. కడియం శ్రీహరి తన 50 ఏండ్ల రాజకీయ సీనియారిటిని ఈ చిల్లర రాజకీయం కోసం వాడుకున్నారని అనిపిస్తుంది. కడియం కావ్యకు ఎంపీ టికెట్ ఇవ్వడంతో.. రాజయ్య, ఆరూరి రమేశ్, పసునూరి దయాకర్ పార్టీకి దూరమయ్యారు. కడియం వల్ల ముగ్గురి వ్యక్తులను కోల్పోయాం.అయినా ఇవాళ పార్టీని డ్యామేజ్ చేశారు. కేసీఆర్‌ను పూర్తిగా మోసం చేశారు. ఇది విలువల్లేని రాజకీయం.ఒక పక్కా ప్రణాళిక ప్రకారం కడియం పార్టీ మారారు. ఇది బ్లాక్ మెయిల్ రాజకీయం. వీళ్లను పవర్ బ్రోకర్లు అనాలా..? రియల్ బ్రోకర్లు అనాలా..? అర్థం కావడం లేదు. తెలంగాణ ఉద్యమం నుంచి ఎదిగి వచ్చిన నాయకులం మేం. తెలంగాణ కోసం వ్యక్తిగత జీవితాలను త్యాగం చేసి, ప్రజా సేవ కోసం పాటుపడాలని కేసీఆర్ నాయకత్వంలో పని చేస్తున్నాం. మీలాంటి వాళ్ల కోసం ఎన్నో త్యాగాలు చేశాం. మేం త్యాగాలు చేసి మీకు పదవులు అప్పజెప్తే.. మీరేమో భోగాలు అనుభ వించి ఇప్పుడు పార్టీని తిడుతున్నారు. ఇది సరికాదు. ఇవాళ మీ వల్ల వరంగల్ జిల్లాలో ఎంతో నష్టం జరిగిందని ఎర్రోళ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు.ఇకపోతే ఇవాళ తెలంగాణలో తెలుగు దేశం మాస్కు వేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తున్నదని ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆరోపించారు. ప్రస్తుతం తెలంగాణలో జరుగు తున్నది రాజకీయ పునరేకీకరణ కాదు. పాత తెలుగు తమ్ముళ్ల పునరేకీకరణ.. వారంతా ఒక వేదిక మీదకు వస్తున్నారు. కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలని చంద్రబాబు డైరెక్షన్‌లో ఈ చేరికలు నడుస్తున్నాయి. పోరాటాలు, ఉద్యమాలు, కేసులు బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్‌కు కొత్తకాదు. భయపడేది లేదు అని ఎర్రోళ్ల శ్రీనివాస్ తేల్చిచెప్పారు. కేసీఆర్ నాయతక్వంలో తెలంగాణ ఎంతో అభివృద్ధి జరిగింది.. అసలు నాకు కాంగ్రెస్ పార్టీ అంటే గిట్టనే గిట్టదని చెప్పిన కడియం శ్రీహరి ఇవాళ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమవడం విడ్డూరంగా ఉందని శ్రీనివాస్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో కడియం అన్ని పదవులు అనుభవించారు. ఒక ముఖ్యమంత్రి పదవి మాత్రమే రాలేదు. రాజకీయం అంటేనే ఒక రైలు డబ్బాలాంటింది. ఎక్కేటోడు ఎక్కుతాడు దిగేటోడు దిగుతాడు. కానీ పదవులకు రాజీనామా చేసి వెళ్లాలని డిమాండ్ చేస్తున్నామని ఎర్రోళ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు.గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లో చేరినప్పుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను శ్రీనివాస్ గుర్తు చేశారు. పార్టీలు మారే ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టి చంపండి అని రేవంత్ అన్నారు. పదవులకు రాజీనామా చేసి వస్తేనే పార్టీలోకి తీసుకుంటాం అన్నారు. రాజీనామాలు చేయకుండా పార్టీలో చేరితే ఆ నాయకుల ఇండ్ల ముందు చావు డప్పులు కొట్టిస్తాం అన్నాడు రేవంత్. మరి ఇవాళ పార్టీలు మారుతున్న ఎమ్మెల్యేల విషయంలో రేవంత్ ఈ రెండు బాధ్యతలు తీసుకోవాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ రెండు పనులు పూర్తయ్యాకనే కాంగ్రెస్‌లోకి చేర్చుకోవాలని డిమాండ్ చేశారు. చెడ్డీ గ్యాంగ్ మాదిరి ఇది వలసల గ్యాంగ్ అని విమర్శించారు. ఈ పదేండ్లు అన్ని రకాల పదవులు అనుభవించి, ఇవాళ పార్టీ మారుతున్నారని ధ్వజమెత్తారు. తీర్థయాత్రలు ముగించుకుని తిరిగి ఇంటికి వెళున్నాం అని కేకే అంటున్నారు. ఈ మాటలు వింటుంటే సిగ్గు అనిపిస్తుంది. రాజకీయాలు నేటి తరానికి ఆదర్శంతంగా ఉండాలి. మీకు టీఆర్ఎస్ పార్టీ తీర్థయాత్రలాగా కనబడు తుందా..? 85 ఏండ్ల వయసులో ఉన్న రాజకీయ కురవృ ద్ధులు ఇలా మాట్లాడం మంచిది కాదు. మరి కాంగ్రెస్ నుంచి కాశీకి పోతారు అది గుర్తుంచుకోండి. ఈ రాష్ట్రంలో పార్టీలు మారే నాయకులు కొంతమంది ఉంటారు. హైదరాబాద్‌లో చెడ్డీ గ్యాంగ్ మాదిరిగా ఇలా పార్టీలు మార్చే గ్యాంగ్ ఉంది. ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీలోకి వెళ్తుంటారు. అక్కడ కష్టపడి పని చేసే నాయకులకు అవకాశాలు రానివ్వకుండా వాటన్నింటినీ ఈ వలస నేతలు లాగేసుకుంటారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీలో ఉండే యువ నాయకత్వం నిరసన వ్యక్తం చేయాలి. అధికారం కోసం మీరంతా కష్టపడ్డారు. కానీ ఇలా పార్టీలు మారే వారి వల్ల నష్టం కలుగు తుంది. రాజకీయ ద్రోహులు..ఇలాంటి వారు ఎక్కడున్న ప్రమా దమే. రాజకీయా లకు కొత్తదనం తీసుకురావాలి కానీ.. ఇలా పార్టీలు మారి రాజకీయాలను భ్రష్టు పట్టించ కూద న్నారు. నాయకులపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతుం దన్నారు. కడియంను చూసి తెలంగాణ ప్రజలు అస్యహించుకుంటున్నారు. కడియం శ్రీహరికి కేసీఆర్ అపారమైన గౌరవం ఇచ్చారు. కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు కుట్రపూరితంగా గత కొద్ది రోజుల నుంచి కడియం వ్యవహరించారు.తాను గొప్ప నాయకుడిని అని కడియం శ్రీహరి అనుకుంటున్నారు. సొంత ఇమేజీ మీద గెలిపించే శక్తి ఉందా..? వయసు పెరిగిన ప్రతి వ్యక్తి మేధావి అనుకుంటే పొరపాటు. దానికి కొన్ని విలువలు ఉంటాయి. మీకు రాజకీయంగా విలువలు ఉన్నాయకుంటే పొరపాటు. మీరంత స్వార్థపరులు, పవర్ బ్రోకర్లు. ఇలాంటి నాయకులకు ప్రజలే బుద్ధి చెబుతారు. ఎస్సీల గురించి ఏనాడూ మాట్లాడలేదు. వ్యక్తిగత జీవితంపైనే కడియం శ్రీహరికి ధ్యాస. టీడీపీలో ఉన్నప్పుడు కేడర్‌ను ఎదగనివ్వలేదు. బీఆర్ఎస్‌లో కూడా ఎదగనివ్వలేదు కడియం అని ఎర్రోళ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు.

# గులాబీ బాస్‌కు వరుస షాక్‌లు

హైదరాబాద్,నేటిధాత్రి:


గులాబీ బాస్ కేసీఆర్‌కు కాంగ్రెస్ పార్టీ కంటిపై కునుకు లేకుండా చేస్తోంది. గేట్లు ఓపెన్ చేశామని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల తర్వాత.. బీఆర్ఎస్ నేతలు హస్తం పార్టీలోకి క్యూ కడుతున్నారు. గత పదేళ్లుగా కేసీఆర్ వెంట నడిచిన నాయకులు పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీల్లో చేరుతున్నారు. ఇప్పటికే కే కేశవరావు, కడియం శ్రీహరి వంటి వారు బీఆర్ఎస్‌కు గుడ్ బై చెప్పగా.. తాజాగా అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కారు పార్టీని వీడతారంటూ ప్రచారం జరుగుతోంది. ఇలా లోక్ సభ ఎన్నికల వేళ బిఆర్ఎస్ గట్టి షాక్ తగిలింది. జీహెచ్ఎంసీ మేయర్ జి.విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి ఆమెను పార్టీలోకి ఆహ్వానించారు. దీపాదాస్ మున్షీ సమక్షంలో మాఎ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మరోవైపు రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావు, భారాస స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆయన కుమార్తె కావ్య కూడా హస్తం పార్టీలో చేరేందుకు రంగం సిద్ధమైంది. త్వరలోనే వీరు పార్టీలో చేరనున్నట్లు సమాచారం. అంతకుముందు మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరికలు పోరుగా కొనసాగుతున్నాయి. శనివారం ఉదయం హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హస్తం కండువా కప్పి ఆమె పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్.. దీపాదాస్ మున్షి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సమక్షంలో కాంగ్రెస్ జాయిన్ అయ్యారు. బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ, రాజ్యసభ ఎంపీ కె కేశవరావు కూడా రోజు కాంగ్రెస్ లో చేరనున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ ను వీడుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఇక, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూడా పార్టీకి గుడ్ బై చెప్పనున్నారు. కడియం కూతరు వరంగల్ బీఆర్ఎస్ ఎంపీగా పోటీ చేయలేనని తప్పుకున్న సంగతి తెలసిందే. ఇకపోతే అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కాంగ్రెస్ పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎక్కువమంది గెలిచారు. దీంతో గ్రేటర్ పరిధిలో ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకోవడం ద్వారా రానున్న లోక్‌సభతో పాటు.. కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపొందచ్చనే అంచనాలో హస్తం పార్టీ ఉన్నట్లు తెలుస్తోంది. కీసరలోని ఓ ఫామ్ హౌస్‌లో బీఆర్ఎస్ నియోజకవర్గం నేతలతో కాలేరు వెంకటేశ్ ఆదివారం సమావేశం కానున్నట్లు తెలుస్తోంది.

# మీ పాలనలో బీసీలకు ఒరగబెట్టిందేమిటీ

➤పదవులన్నీ మీచేతుల్లోనే పెట్టుకున్నారుగా ➤బిసి సంక్షేమంపై చర్చకు సిద్దమా
➤బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు పొన్నం సవాల్

హైదరాబాద్,నేటిధాత్రి:

భారాస పాలనలో బడుగు, బలహీన వర్గాలకు ఏం న్యాయం చేశారో కేటీఆర్ చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అధికారంలో ఉండగా మీరే అన్ని ముఖ్యమైన పదవులు చేపట్టి.. ఇప్పుడు కల్లబొల్లి మాటలు చెబుతున్నారని విమర్శించారు. బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చాక కులగణన చేపట్టామన్నారు. భారాస పాలనలో జరిగిన మోసాలన్నీ ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో జరిగిన మోసాలు అన్ని బయటకు రావడంతో ఆ పార్టీ నేతలు అయోమయంలో పడ్డారని ప్రభాకర్ అన్నారు. శనివారం నాడు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... గత కేసీఆర్ పాలనలో బడుగు బలహీన వర్గాలకు ఏమి న్యాయం



చేశారో మాజీ మంత్రి కేటీఆర్ చెప్పాలని ప్రశ్నించారు. మీరే అన్ని ముఖ్యమైన పదవులు చేపట్టి కల్లబొల్లి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బలహీన వర్గాలకు ఏమి చేశారో బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమన్నారు. కాంగ్రెస్ అధికారం వచ్చాక కులగణన చేపట్టామని తెలిపారు. 16 కులాలకు కార్పొరేషన్లు కేటాయించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో బలహీన వర్గాలకు అన్యాయం జరిగితే అడిగే స్వేచ్ఛ తమకుందని చెప్పారు. 23 ఏళ్లలో బీఆర్ఎస్‌లో బలహీన వర్గాలకు ఏ ఒక్కరికి న్యాయం చేయలేదన్నారు. బీజేపీ బలహీన వర్గాల వ్యక్తిని అధ్యక్ష పదవి నుంచి తొలగించి కిషన్ రెడ్డికి ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ నేతలపై విమర్శలు చేసే ముందు కేటీఆర్ వొళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999